THE ANDHRA PATRIKA_MADRAS.

6 పేజీలు వెల 1 అణా. హోలీ 0-12

మద్రాసులో తెనుగు మాట్లాడేవారి సంఖ్య: వాంచూకు ప్రభుత్వం ఇచ్చిన లెఖ్కలు
—5 వ పేజీ

ఆంధ్రపత్రిక

మద్రాస్ ఒలింపిక్ ఆటలు: చెడుగుడు పోటీలో కొల్లూరు జట్టు గెలుపు
—6 వ పేజీ

Regd. No. M 1119 సంపుటం 39 సంచిక 292 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారము 24-1-1953

న్యాయమూర్తివాంచూ ఆంధ్రదేశపర్యటనలో తొలిఘట్టం సమాప్తి

హైద్రాబాద్ విభజన అయేవరకు మద్రాసులోనే ఆంధ్రరాజధాని

న్యాయమూర్తివాంచూకు కాకినాడ ప్రముఖుల విజ్ఞాపనలు

పట్టణంలోని వివిధ భవనాల సందర్శనం

కాకినాడ, జనవరి 22: మద్రాసు నగరం మీద ఆంధ్రుల హక్కులు సక్రమమైనవనే నినాదాలు ఆకాశాన్నంటుతూండగా, జస్టిస్ వాంచూ ఈవేళ సాయంకాలం 3 గంటలకు రహదారి బంగాళానుంచి బయలుదేరి, ఆంధ్రపాలీటెక్నిక్ కేంద్రం, బర్నాషెల్ కార్యాలయ భవనాలు, ఇంజనీరింగు కళాశాల మొదలయినవాటిని సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు

కాకినాడ మున్సిపల్ ఛైర్మన్ శ్రీ సి. వి. కె. రావు, వైస్‌ఛైర్మన్ శ్రీమతి పాల్‌పతి, శ్రీ మువలిగంటి తిరుమల రావుగారలు న్యాయమూర్తి వాంఛూగారికి స్వాగతమిచ్చారు

శ్రీ తిరుమల రావుగారు న్యాయమూర్తి వాంఛూతో ప్రసంగించేసందర్భంలో ఆంధ్రరాష్ట్రం విషయమైఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుసంఘం వారు ఇటీవల చేసిన తీర్మానాన్ని శ్రీ వాంఛూకు ఎరుక పరుస్తూ, స్థాధీగారి ప్రతిపాదనల ననుసరించి 1947 లో స్టేట్సుకౌన్సిల్లో సూచించబడిన తీర్మానాలను కూడా న్యాయమూర్తి వాంఛూగారి దృష్టిలోకి తెచ్చారు

అనంతరం, ఛైర్మన్ శ్రీ సి. వి. కె. రావుగారు స్థానిక పురపాలక సంఘం వారు ఇటీవల అత్యధిక మెజారిటీతో ఆమోదించిన తీర్మానం ప్రకారం మద్రాసులోనే తాత్కాలికాంధ్ర రాజధాని యేర్పాటు చేయబడాలని శ్రీ వాంఛూగారికి తెలియచేశారు.

రాష్ట్రి మెప్పుడు ఏర్పడగలదని శ్రీ రావుగా రడిగిన ప్రశ్నకు సమాధానంగా వీలయినంత త్వరలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రి మేర్పడగలదనీ, వీలయినంత త్వరలో తన నిర్ణయమును కేంద్ర ప్రభుత్వానికి పంపించగలననీ శ్రీ వాంఛూగా రన్నారు

కాకినాడ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుని హోదాలోను, తన వ్యక్తిగత భాగ్యతమీద స్టేట్ కౌన్సిలు సభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణగారు శ్రీ వాంచూకు విజ్ఞాపనలనుసమర్పించారు.

పోలీసు యువజన సంఘం తరపున శ్రీ బందివాడ పాండురంగారావు గారు, తుల్యభాగ రైతుసంఘం తరపున శ్రీ మూర్ల అప్పయ్య శాస్త్రిగారు, సాహిత్య ప్రచారక సంఘం తరపున శ్రీ బి. బి. ఎస్. పాత్రుడుగారు శ్రీ కె. వి. రత్నంగారు, మరికొన్ని సంఘాలవారు న్యా॥ వాంచూగారికి విజ్ఞాపనలు సమర్పించారు

మదరాసు రాష్ట్ర శాసనసభ కొన్నిసభ్యులు శ్రీ పరసింహాచారిగారు సత్యనారాయణ, మదరాసు రాష్ట్ర సభ్యులు శ్రీ ఎస్. ఆర్. వి. కృష్ణరాజుగారు కాకినాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణరాజు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ పళ్లంరాజుగారలు కూడా న్యా॥ వాంఛూకు సందర్శించారు

హైద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర యేర్పడేవరకు గాంధేయ జాతి పిలుచుచున్నారు శ్రీ వాంఛూగారు ప్రసంగించారు ప్రజలు చాలాప్రశాంతంగా వ్యవహరించి, మేళతాళాలతో శ్రీ వాంఛూకు స్వాగతమిచ్చారు అతరువాత ప్రజలు నిశ్శబ్దంగా కూర్చుని శ్రీ వాంఛూగారి ప్రసంగం విన్నారు. ఆటుపిదప శ్రీ వాంఛూగారు కంపార్టుమెంటు తలుపుపట్ట నిలబడి ప్రజలకు దర్శనమిచ్చారు

ప్రజలు సంతృప్తి నందనాలతో తిరిగి వెళ్ళారు.

నిన్నరాత్రి పదిన్నరకు రైలు అనకాపల్లి స్టేషనుమీద రాగానే ప్రజలు ఆంధ్రరాజధాని మద్రాసులోనే అనే నినాదాలతో స్టేషనులో సుమిసూడారు మరికొంతమంది విజయవాడే ఆంధ్ర రాజధాని అనే నినాదాలు చేశారు ఒక్కరుమాత్రం కాకినాడలో ఆంధ్ర రాజధాని అనే నినాదం చేశారు

శ్రీలు విశాఖపట్టణము స్టేషనులో ప్రవేశించగానే వేలాదిప్రజలు విద్యార్థులు 'మద్రాసును ఛీఫ్‌కమిషనరు రాష్ట్రంగా చెయ్యాలి', 'మద్రాసే ఆంధ్రరాజధాని' అనే నినాదాలతో శ్రీ వాంఛూకు స్వాగతమిచ్చారు. తుని యార్డులో స్వీకరించడం జరుగుతుంది.

విశాఖపట్టణంలో విజ్ఞప్తుల స్వీకారం: ఏవిధభవనాల, ఖాళీప్రదేశాల పరిశీలన

మద్రాసు ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానికావాలని దారిపొడుగునా నినాదాలు

[ఆంధ్రపత్రికవిలేఖరి]

విశాఖపట్టణం, జనవరి 23: విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ పట్టణాలను పరిశీలించినపిదప, జస్టిస్ శ్రీ వాంచూ ఈ వేళ విశాఖపట్టణంలోని భవనాలను, బహిరంగ ప్రదేశాలను పరిశీలించడంతో ఆంధ్రదేశంలో వారి పరిశీలనా పర్యటనలో మొదటిఘట్టం సమాప్తమయింది

కలకత్తా మెయిలులో రేపు ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి శ్రీ వాంచూ నెల్లూరు వెళ్ళగలరు. నెల్లూరు, తిరుపతి, అనంతపురం చూచి 27 ఉదయం మద్రాసు చేరగలరు వాంచూగారు కాకినాడనుంచి నిన్నరాత్రి యిక్కడికి వచ్చారు.

హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం మేనేజింగు డైరెక్టరు శ్రీ ఆర్. ఎల్. గుప్తగారింట్లో శ్రీ వాంచూగారు బస చేస్తున్నారు ఆయాప్రతినిధి వర్గాలతో సంప్రతింపులు జరపడం, విజ్ఞాపనలు అందుకోనడం మొదలయిన కార్యక్రమాలు ఈ వేళ సాయంకాలం 3 గంటల నుంచి ప్రారంభమైనవి

[ఈ విజ్ఞాపనలు విడిగా ప్రచురింపబడినవి

జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. రావుగారు వెంటరాగా శ్రీ వాంఛూగారు నేటి ఉదయం యీ పట్టణంలోని భవనాలను, ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు

కాకినాడనుంచి ప్రయాణం

శ్రీ వాంఛూగారు కాకినాడనుంచి పామర్రుకోటకు కారుమీద వచ్చారు పామర్రుకోట స్టేషను సుమారు రెండు వేలమంది ప్రజలతో కిటకిటలాడిపోయింది ప్రజలు విజయవాడే ఆంధ్ర రాజధాని అనే నినాదాలు చేశారు స్టేషనులో నడిగూడిన ప్రజా సందోహాన్ని అతికష్టంమీద పాయుధ పోలీసులు అదుపులోకి తీసుకురాగలిగారు జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ రోషన్, రైల్వే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి. సుబ్బారావు, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వేణుగోపాల్ ప్రభృతులు చాలా చాకచక్యంతో వ్యవహరించి జనాన్ని సర్దగలిగారు

విజయవాడలో ఆంధ్రరాజధానికావాలంటూ కొన్ని విజ్ఞాపనలు మద్రాసులోనే తాత్కాలిక కేంద్ర రాజధాని ఏర్పరచాలంటూ మరికొన్ని విజ్ఞాపనలు శ్రీ వాంఛూగారికి సమర్పించబడినవి

పోతే పామర్రుకోటలో రైలు బయలుదేరిన తరువాత దోవలోని మిగతా స్టేషనన్నింటిలో మద్రాసులోనే ఆంధ్రరాజధాని యేర్పాటుచెయ్యాలనీ, మద్రాసును చీఫ్‌కమిషనరు రాష్ట్రం చెయ్యాలనే ప్రదర్శనలు జరిగినవి

అన్నవరం స్టేషనులో శ్రీ పొట్టి శ్రీరాములుగారికి జోహారు అర్పిస్తూ, మద్రాసే ఆంధ్రరాజధాని అంటూ నినాదాలు చేశారు

తుని స్టేషనులో ప్రజలు మద్రాసే ఆంధ్రరాజధాని అనే నినాదాలతో న్యాయమూర్తి వాంఛూను అభినందించారు తుని రెవిన్యూడివిజనల్ ఆఫీసరు శ్రీ డి. రామచంద్రరావు నాయుడు, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వేణుగోపాల్ గారలు శ్రీ వాంఛూను సందర్శించి స్థానిక నాయకులను ఆయన కలుసు పరిచయం చేశారు. స్థానిక నాయకులు శ్రీ వాంఛూగారికి విజ్ఞాపనలు సమర్పించారు శ్రీ కె. జగన్నాథరావుగారు తమ విజ్ఞాపనలో మద్రాసే ఆంధ్రరాజధానిగా యేర్పాటు కావాలనే వాదనను సమర్థించారు శ్రీ వాంఛూ ప్రజలు తనపట్ల చూపించిన గౌరవానికి, తనకిచ్చిన స్వాగతానికి కృతజ్ఞతలు తెలియచేశారు

శ్రీ నిజలింగప్పకు వాంచూ పిలుపు

28-వ తేదీ ప్రాంతాన వచ్చి కలుసుకొమ్మని

హుబ్బళ్ళి జనవరి 22 అఖిల భారత సంప్రతింపులకై ఈ నెల 28 వ తేదీనాటికి ఒకసారివచ్చి మాట్లాడి పొమ్మని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు యస్. నిజలింగప్పగారికి న్యాయమూర్తి వాంచూనుంచి ఆహ్వానం వచ్చింది

ఆంధ్ర విషయాలను గురించీ, ఇదివరకు ఆయనతో చర్చించవలసిందంటే తత్సంబంధమైన ఇతర సంగతులను గురించీ కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు న్యాయమూర్తివాంచూకు తెలియజేస్తారని ఇవాళ ఇక్కడ అధికారవర్గాలవారు తెలుస్తున్నది

కొంతమంది 'విజయవాడ రాజధానిగా ఉండాలి' అనీ, ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలి' అనీ నినాదాలు చేశారు.

విశాఖపట్టణం సీమనుకు రైలుబండ్లు బయటికి రాత్రిసరిగ్గా పదకొండున్నర అయింది జిల్లాకలెక్టరు శ్రీ వి. కె. రావు, పోలీసు సూపరింటెండెంటు గారి ఆంతరంగిక కార్యదర్శి శ్రీ వెంకట్రామయ్య ప్రభృతులు శ్రీ వాంచూగారికి పూలమాలలంకృతులను చేసి స్వాగతం చెప్పారు (స్వ వి)

తపాలా సెలవు దినం

జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినము తపాలాఉద్యోగులకు సెలవుగా పరిగణింపబడుతుంది ఒక పర్యాయం టపాబట్వాడా జరుగగలదు ఉదయం నుండి 10 మధ్య ఎక్స్‌ప్రెస్ తంతి మణియార్డల స్వీకరించడం జరుగుతుంది.

మద్రాసును కమిషనర్ రాష్ట్రం చెయ్యాలి

తమిళరాష్ట్రం ఏర్పడేవరకూ మద్రాసే ఆంధ్ర రాజధాని కావాలని విశాఖ పౌరుల విజ్ఞాపన

విశాఖపట్టణం, జనవరి23 నవ్యాంధ్రరాష్ట్ర రాజధాని సమస్యపట్ల శ్రీయుతులు ప్రకాశంపంతులు, తెన్నేటి విశ్వనాథంగారల వైఖరిని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం వైఖరినీ బలపరుస్తూ కృషీకర్లూ, కమ్యూనిస్టు పార్టీల వైఖరులను నిరసిస్తూ విశాఖపట్టణం పౌరుల తరఫున రావుసాహెబ్ డి. సీతారామమూర్తిగారుజస్టిస్ వాంఛూకు ఈవేళ ఒక విజ్ఞాపన సమర్పించారు

ఆ విజ్ఞాపన పత్రంలో యింకా యీక్రింది ముఖ్యాంశాలున్నవి,

"బళ్ళారి జిల్లాలోని నిర్వివాద తెలుగు ప్రాంతాలు, నెల్లూరు-మద్రాసుల మధ్యనున్న ప్రాంతం ఉత్తర ఆర్కాటు, సేలంజిల్లాలలోని తెలుగు ప్రాంతాలతో పాటనే ఆంధ్రరాష్ట్రి యేర్పరచాలి బరిష్పాలోని కోరాపుట్టి, గంజాం జిల్లాలను, మధ్యప్రదేశంలోని బస్తరును, హైద్రాబాదులోని తెలుగు ప్రాంతాలు మొదలయినవాటి విషయం పరిశీలించడానికి పరిశీలన నిర్ణాయక సంఘం నియమించే అవకాశం కలిపిస్తూ నవ్యాంధ్ర రాష్ట్రి యేర్పరచాలి

"వివిధ భాషా ప్రాంతాలకు చెందిన ప్రజల సమష్టి కృషితో ప్రస్తుతపు రాష్ట్రత్వం పొందిన బొంబాయి, మద్రాసులవంటి నగరాలను ప్రత్యేక కమిషనరు రాష్ట్రాలుగా యేర్పాటు చెయ్యాలని ధార్ కమిషన్‌వారు ఇదివరకే నిర్ణయించారు ఆ నిర్ణయంతో మేము ఏకీభవిస్తున్నాం ఇదే నిర్ణయాన్ని ఈ విషయంలో స్వీకరించవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం"

విశాఖపట్టణంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన అనేక కార్యాలయాలున్ని విషయం ప్రస్తావిస్తూ విశాఖ కాకినాడ కేంద్రం యొక్క ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, విశాఖ పట్టణంలో కేంద్ర స్థితి అత్యాదరకరంగా వుంటుందని చెప్తూ ఇక్కడే శాశ్వతాంధ్ర రాజధాని నెలకొల్పడం సమంజసమని కూడా ఆ విజ్ఞాపనలో సూచించారు.

ఒకే గవర్నరు, హైకోర్టు

ఆంధ్ర రాష్ట్రం గవర్నరు మొదలగు విషయాలను గురించి ఆ విజ్ఞాపనలో యిలా వున్నది:

"మద్రాసును ఛీఫ్ కమిషనరు రాష్ట్రంగా యేర్పాటుచేసి, ప్రత్యేక తమిళ రాష్ట్రం యేర్పరచే వరకు ఈ రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నరు, ఒకే హైకోర్టు వుండడం ఆర్థికంగా ప్రయోజనకరమని మేము భావిస్తున్నాం.

"పరిశీలన నిర్ణాయక సంఘం నియమించబడిన విశాలాంధ్ర అవతరించిన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి వేరే గవర్నరు, హైకోర్టులను యేర్పాటు చేసే విషయం పరిశీలించవచ్చు. అయితే, ఆంధ్రకు ప్రత్యేకంగా రెవిన్యూబోర్డు, పర్సోనెల్ కమిషను, హిందూ దేవాదాయ ధర్మాదాయాల బోర్డు వుండడం అవసరం

"శాశ్వతాంధ్ర రాజధానిని విశాఖపట్టణంలో నెలకొల్పాలని సూచిస్తున్నామంటే యీ పట్టణంమీద మాకుగల అభిమానం, ఇతర పట్టణాలు మొదలయినవాటి పట్ల మాకుగల అసమానంగాని దానికి కారణంకాదు. ఈ సంకుచిత భావాలతో నిమిత్తం లేకుండా యిప్పటికే చెప్పుకోదగ్గ ప్రాముఖ్యం లోకి వచ్చిన పట్టణంలో శాశ్వతాంధ్ర రాజధాని వుండాలనే వుద్దేశ్యం

(2 వ పేజీ చూడుడు)

చైనా ప్రభుత్వ లోపాలు

నిరంకుశత్వం హెచ్చినటు మంత్రుల అంగీకారం

హాంకాంగ్, జనవరి 22 చైనా ప్రభుత్వం నిరంకుశంగా వున్నదనీ, నాయకత్వానికి అవసరమైనగుణాలు దానికి లేకుండా వున్నవనీ, తమ తప్పులనుండి వారు గుణపాఠము నేర్చుకొనడంలేదనీ 5 గురు చైనా మంత్రులున్నూ చాలామంది ఉప మంత్రులున్నూ ఒప్పుకున్నట్లు 'పీకింగ్ పీపిల్స్' అనే దైనిక పత్రిక ప్రకటించింది.

ఆర్థికశాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల సంఘంలో ఆర్థికశాఖమంత్రి వ్యవసాయశాఖమంత్రి, పీటిసరవరాశాఖ మంత్రి, ఆహారశాఖమంత్రి, రైల్వే అధికశాఖ, ఉపమంత్రులు బహిరంగా ఒప్పుకున్నారని పత్రిక వ్రాశారని పేర్కొంటోంది.

ఎద్రాసులోనే ఆంధ్ర రాజధాని, హైకోర్టు

పథస్థానికసంస్థలఅధ్యక్ష ఉపాధ్యక్షుల మహాసభ తీర్మానం

బందరు, జనవరి 22: ఆంధ్రరాజధానిని హైకోర్టును మద్రాసులోనే యేర్పాటుచేస్తూ తక్షణం ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించాలని, మద్రాసు నగరమును, పరిసర ద్విభాషాప్రాంతాలను కలిపి చీఫ్‌కమిషనర్ రాష్ట్రం చేస్తున్నట్లు పెంటపాటి ప్రకటించాలని, యిక్కడి జరిగిన అంధ్రస్థానిక స్వపరిపాలనాసంస్థల (జిల్లాబోర్డులు, మున్సిపాలిటీలు) అధ్యక్షు, ఉపాధ్యక్షుల మహాసభలో తీర్మానంచేశారు చిరకాలంగా మద్రాసునగరంలో స్థిరనివాస మేర్పరుచుకొని, నగరాభివృద్ధికి తోడ్పడి, ఆంధ్ర, తమిళ, తదితర అల్పసంఖ్యాక భాషా ప్రజల, విద్య, సాంస్కృతిక, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతున్నూ, ఉమ్మడి సొత్తుగా ఉండి, నగరంలో పెంపొందింపబడిన విద్య, వైద్యసదుపాయములను, తదితర సౌకర్యములను, వివిధ భాషాప్రజలకున్ను న్యాయంగా లభించునట్లు చేయుటకున్నూ, నగరమును చీఫ్‌కమిషనర్ రాష్ట్రం చేయడమే ఉత్తమమార్గమని, పథివారు విశ్వసిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు

నవ్యాంధ్రరాష్ట్రస్థాపనకి, మదరాసు రాష్ట్రమును పరిసర ద్విభాషాప్రాంతాలతో చీఫ్‌కమిషనర్ రాష్ట్రంగా యేర్పడుటకు, నగరంలో ఆంధ్రరాజధాని ఉండుటకు చేయుటకు, పొట్టి శ్రీరాములు గారి ఆత్మబలిదానమునకు జోహార్లర్పిస్తూ, వారి మరణమునకు సంతాపం ప్రకటిస్తూ పథివారు తీర్మానంచేశారు

నిన్న సాయంకాలము, మహాసభాధ్యక్షుని తీర్మాన ప్రతిపాదనానంతరం అమలాపురం, గూడూరు మున్సిపాలిటీల చేర్మన్లు మద్రాసు నగరంపై ఆంధ్రులభుగల హక్కులను వివరిస్తూ ఉపన్యసించారు తర్వాతి మహాసభ, విషయ నిర్ణయసభగా మారినది సభవారు కనీసం 7 గంటలసేపు చర్చ జరిపి తీర్మానాలు తయారుచేశారు తీర్మానములను మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించారు తగాదాలు లేకుండా, తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించి మహాసభ జయప్రదమగుటకు తోడ్పడిన ప్రతినిధులకు అధ్యక్షులు ధన్యవాదాలర్పించారు

మద్రాసు రాష్ట్రంలోని తెలుగు భాషా ప్రాంతాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమును నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించివందుకు, నూత్న ఆంధ్రరాష్ట్రి నిర్మాణమునకు సంబంధించి ఆర్థిక వ్యవహారాలను, తదితర వస్తువులను విచారించుటకు న్యాయమూర్తి వాంఛూను నియమించుటకు కేంద్రప్రభుత్వమునకు మహాసభ వారు కృతజ్ఞత తెలిపారు మహాసభ ఆమోదించిన మరికొన్ని తీర్మానాలు:

మద్రాసు రాష్ట్రంలో తమిళనాడు నందున్న జిల్లా బోర్డులు, మున్సిపాలిటీలవలెగాక, ఆంధ్రదేశములోని, జిల్లాబోర్డులు, మున్సిపాలిటీలు, ప్రజలకు అత్యంత ప్రధానంగా కావలసిన పరుపాయములను-నీటి పరపరా, దుమ్ము రేణువినోదు మొదలైనవి-గూడా కల్పించలేని స్థితిలోఉన్న వనుటనిర్వివాదమైన విషయం గ్రాంట్లరూపేణాగాని, అప్పులరూపేణాగాని మద్రాసు ప్రభుత్వం అవసరమైన డబ్బును మంజూరు చేయకపోవడమే యిందుకు కారణం ఇటీవల కొన్ని పంచాయితీలుగా, కొన్ని మున్సిపాలిటీలు, జిల్లాబోర్డులు, నీటి పరపరా, దుమ్ము రేణువినోడ్లు మొదలగు ప్రధాన స్కీములను ఆమలు జరుపుటకు, తమ స్వంత నిధినుండి డబ్బు ఖర్చుపెట్టడం జరిగింది ఈ ఖర్చు, గ్రాంట్లరూపేణాగాని, అప్పులరూపేణాగాని, ప్రభుత్వంనుండి వాటికి రావలసియున్నది ఈ ఖర్చు మొత్తములను, రాష్ట్రప్రభుత్వం, ఉమ్మడి ద్రవ్యంనుంచి, ఆయా మున్సిపాలిటీలకు, జిల్లాబోర్డులకు ముట్టజెప్పవలెను కాబట్టి, మూత్న ఆంధ్రరాష్ట్రం, అవశిష్ట మద్రాసు రాష్ట్రముల మధ్య డబ్బు బాలాలు వేయునప్పుడు, యీ విషయం న్యాయమూర్తి వాంచూ దృష్టికి తెచ్చుటకు మహాసభవారు తీర్మానించారు

ఈ మహాసభ ఆమోదించిన తీర్మానాలను న్యాయమూర్తి వాంచూకు వివరించుటకుగాను శ్రీయుతులు డాక్టర్ టి. బి. ఎస్. చలపతిరావు, కె. వీరసింహారావు, కె. కృష్ణమూర్తి, బి. నాగయ్యగారలకు అధికారమిచ్చారు

విషయ నిర్ణయ సభ తీర్మానం

మద్రాసు నగరంగురించి, విషయ

(2 వ పేజీ చూడుడు)

రాజమండ్రి ఇంపీరియల్ బ్యాంకు ఆవరణలో దొంగతనం

రాజమండ్రి జనవరి 22: ఇక్కడి ఇంపీరియల్‌బ్యాంకు ఆవరణలో పట్టపగలు 6 వేల రూ॥ దోపిడీ జరిగింది డబ్బుపోగొట్టుకొన్న పెద్దమనిషి పోస్టుమాస్టర్ ఓవర్సీర్ ఇవ్వటికి అందిన సమాచారమునుబట్టి ఆ ఓవర్సీర్‌గారు 6 వేల రూ॥ లకు ఇండెంటు బ్యాంకులో మార్చుకొని, డబ్బుతీసుకొని ఆవరణలో ఉన్న సైకిలుతాళము తీస్తుండగా ఎక్కడనో రూపాయలు క్రిందపడినట్లనిపించినదనీ ఆదేమోచూచుటకు ఆయన ఆ సైకిళ్ళ మళ్ళగానే ఇంటిలో దగ్గరనున్న డబ్బునంచీ ఆచూతం అదృశ్యమైపోయిందనీ తెలియవచ్చింది కేసు దర్యాప్తుజరుగుచున్నది.

ఈ బ్యాంకు ఆవరణలో వేక్రితం సంవత్సరం 1010 రూ॥ లులాగే దొంగిలించబడినవట. (ప్రే వి)



విడుదల 24-1-53 శనివారం ఉదయం 11 గంటలకు
మద్రాసు - అశోక్ & న్యూ ఎలిఫిన్‌స్టన్ థియేటర్లలో

మెజిస్టిక్ & న్యూసిటీ టాకీస్ | బెంగుళూరు | శేషమహల్ | విజయవాడ
రంజిత్ | మైసూరు | కాకుల | రాజమండ్రి
సెంట్రల్ | మంగళూరు | పలని టాకీస్ | మధుర
ప్యారెక్ & నిషాత్ | హైద్రాబాద్ (శక్తి)

రోజూ అడ్వాన్సు బుకింగు జేసుకోవచ్చును

ప్రదర్శన వేళలు: మద్రాసు రోజూ మ॥ 2 45 సా॥ 6 15; రా॥ 9 45 గంటలు 24 తేది ఉ॥ 11 గంటలకు 25,26 1 53 ఉ॥ 10 గంటలకు ప్రత్యేక ఉదయప్రదర్శనము
బెంగుళూరు రోజూ మ॥ 3; సా॥ 6-30 రా॥ 9 45 గంటలకు, 24 25, 26 1 53 ఉ॥ 11 గంటలకు ప్రత్యేక ఉదయప్రదర్శనము

ఇంకను కొలంబో, గాలినిలో 30-1-53 తేదీ నుండి

దక్షిణమునకు పోర్ డిస్ట్రిబ్యూటర్సు: సెలక్టు పిక్చర్సు సర్క్యూట్-బెంగుళూరు-2.

గంటల పంచాంగం

సందన శంకర శుభకృత్ శక వత్సరము
1953 సం॥ జనవరి 24 శనివారం
శ॥ వసంత ఋ॥ పుష్య శు॥ పౌర్ణమి
సూర్యోదయం ఉ॥ 7-22 అస్తమయం సా॥ 5-10
చంద్రోదయం రాత్రి 10-6 కృత్తిక సా॥ 7-46
సూర్యోదయం ఉ॥ 7-22 అస్తమయం సా॥ 5-10
చంద్రోదయం రాత్రి 10-6 కృత్తిక సా॥ 7-46
సూర్యోదయం ఉ॥ 7-22 అస్తమయం సా॥ 5-10
చంద్రోదయం రాత్రి 10-6 కృత్తిక సా॥ 7-46

తిథి పౌర్ణమి రా॥ 10-36 తరువాత పాడ్యమి
నక్షత్రం ఉ॥ 12-39 తరువాత 2-9 తరువాత
యోగం సా॥ 2-48 తరువాత 4-30 వరకు

ఆంధ్రపత్రిక

ఉదయం సంచిక శుభకృత్ సంవత్సరం
శనివారం

మధ్యప్రాచ్య రక్షణ: పాకిస్తాన్

పాకిస్తాన్‌ను చేరదీసి, భారత ప్రభుత్వం ప్రస్తుత తటస్థ విధానంలో మార్పు తీసుకు రావడానికి బ్రిటన్, అమెరికాలు చేస్తున్న ప్రయత్నాలు ఏవీకూడా ఫలించవని భారత విదేశాంగ విధానం మూల సూత్రాలను గ్రహించకలిగిన వారందరూ తెలుసుకోగలరు. భారత - పాకిస్తాన్ల సఖ్యత ఈ ప్రాంతంలో బ్రిటన్, అమెరికాల వ్యూహాన్ని భగ్నంచేయగలదు. ఈ రెండు ప్రభుత్వాలూ తమ విభేదాలను పరిష్కరించుకొని ఒకే విదేశాంగ విధానాన్ని అనుసరించకలిగిన, ప్రాచ్య ప్రపంచ రాజకీయాలలో బ్రిటన్, అమెరికాలకు స్థానం లేకుండా పోతుంది. ప్రాచ్యదేశాలలో పాశ్చాత్య దేశాలు తమ కనుకూలమైన, తమకు ఇష్టమైన విధానాన్ని అనుసరించడం సాధ్యం కాదు.

భారతదేశం బ్రిటన్, అమెరికాల కోర్కెవల్లగాక, పరిస్థితులనుబట్టి తన విదేశాంగ విధానాన్ని నిర్ణయించుకుంటుంది. యుద్ధానికి దారితీయగల, అంతర్జాతీయ సంఘర్షణల ప్రోత్సహించగల విధానాన్ని దేనినీ భారత ప్రభుత్వం అనుసరించదని బ్రిటన్, అమెరికాలు గ్రహించకపోలేదు. ప్రస్తుతం మరికొంత కాలం ఇరుకూడా భారత దేశ విధానప్రభావం అసియా దేశాలపై ఎక్కువగా వుండకతప్పదు.

పరాధీన రాజ్యాలు ఇప్పటికే, స్వాతంత్ర్య సంపాదనకు భారత దేశసహాయాన్ని అర్థిస్తూ, భారత దేశ నైతికబలం మీదనే ఆధారపడివుంటున్నవి. ఇండోచైనాలో ఫ్రాన్సు, మలయాలో బ్రిటన్, కొరియాలో సమితి పేరిట అమెరికా అనుసరిస్తున్న విధానాలవల్ల ప్రపంచ ప్రజలలో తీవ్ర విముఖత కలగడానికి భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానమే కారణం.

పాకిస్తాన్-భారత దేశములు, ఈ నాడు బ్రిటన్-అమెరికాలు వ్యవహరిస్తున్నట్లు, ప్రపంచ వ్యవహారాలలో వ్యవహరించకలిగిన ప్రపంచ శీఘ్ర గతే మారిపోగలదు. ఈ సత్యాన్ని గ్రహించినందువల్లనే బ్రిటన్, అమెరికాలు ఈ రెండుజాత్యాలనూ పీలైనంత దూరంగా వుంచడానికి ప్రయత్నిస్తున్నవి. ఇందుకు కాశ్మీరు తగాదా అ రాజ్యాలకు ఎక్కువగా ఉపయోగిపడుతున్నది. కాశ్మీరు విషయంలో ఈ రెండు రాజ్యాలు తెలుసుకున్నంతవరకూ పాకిస్తాన్ అనుకూలమైన విధానాన్నే అనుసరిస్తూ పాకిస్తాన్ బాధాన్ని బలపరిచే సూచనలను ప్రతిపాదిస్తూ వచ్చినవి. తిరిగి క్రిందటి మాసంలో, భారతప్రభుత్వం తీవ్రంగా ప్రతిఘటిస్తున్నప్పటికీ భద్రతా మండలిలో పాకిస్తాన్‌కు అంగీకారంగా ఉండగల తీర్మానాన్ని అమోదింపజేసినవి. దాదాపు రెండుసంవత్సరాలుగా కాశ్మీరు సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న డా॥ గ్రాహంకూడా భద్రతామండలి తీర్మానం ఆధారంగా సంప్రతింపులు జరిపి సాధింపక కలిగేది ఏమీవుండదనిభావించారు.

బ్రిటన్, అమెరికాలు వాంఛిస్తున్నది యథార్థానికాశ్మీరు సమస్యా పరిష్కారం కాదు. భారత, పాకిస్తాన్‌లు ఏకమై విదేశాంగ వ్యవహారాల్లోఒకేవిధానాన్ని అనుసరించడానికి వీలుగాని పరిస్థితులను కల్పించడమే ఈ రెండు రాజ్యాల లక్ష్యమని మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థలో చేరవలసిందిగా పశ్చిమ రాజ్యాలు పాకిస్తాన్‌ను ఆహ్వానించడంతో స్పష్టమైంది. మధ్య ప్రాచ్య రక్షణ వ్యవస్థలో పాకిస్తాన్‌కు స్థానం ఏవిధంగా వుంటుందో భౌగోళిక పరిస్థితులనుబట్టివూహించలేము. మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థలో వుండగల రాజ్యాలన్నీ ముస్లిం రాజ్యాలే అయివున్నందువల్ల, ముస్లిం రాజ్యాలలో పాకిస్తాన్ పెద్ద రాజ్యం అయివున్నందువల్ల మధ్యప్రాచ్య రక్షణలో పాకిస్తాన్‌ను చేర్చడం అవసరమని బ్రిటన్, అమెరికాలు భావించివుండవచ్చును. కాని పాకిస్తాన్‌ను మధ్య ప్రాచ్య రక్షణ వ్యవస్థలో చేర్చినందువల్ల భారతప్రభుత్వ విధానంలో ఎట్టిమార్పు రాగలదో పాకిస్తాన్, భారత దేశాల సంబంధాలు ఎలా విషమించగలవో బ్రిటన్, అమెరికాలు గుర్తించి యుండకపోవు. కాని పాకిస్తాన్ ప్రభుత్వం భారత దేశంపై పగ సాధించాలనే ఉద్దేశ్యంతో, కాశ్మీరు విషయంలో పశ్చిమరాజ్యాల సహాయాన్ని సంపాదించాలనే ఆశతో మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో చేరడానికి సమ్మతించి యుండవచ్చును. ఈ పరివర్తనవల్ల భారతప్రభుత్వ వైఖరి ఎలా వుంటుందో పండితో నెహ్రూ హైదరాబాదునభలో స్పష్టం చేసివున్నారు. అయినా అమెరికా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చర్చించేందుకు కరాచీకి ప్రధానోద్యోగులను పంపుతున్నది. ఆకస్మిదట భారత-పాకిస్తాన్‌ల విషయంలో అమెరికా ఎలాంటి విధానాన్ని అనుసరించగలదో ఈ సంఘటనను బట్టి గ్రహింపవచ్చును. పాకిస్తాన్ ఈ విధానం ఎలాంటి ప్రమాదాలకు దారితీయగలదో ఇప్పటికైనా గ్రహించలేకపోవడం అత్యంత శోచనీయం.

ట్రిబ్యూనల్ తీర్పుకు ఆక్షేపణ

హైదరాబాదు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు

హైదరాబాదు, జనవరి 22: ఆలంపూరు గద్వాల జంట నియోజకవర్గం నుంచి హైదరాబాదు శాసనసభకు జరిగిన ఎన్నికల పెట్లదరటూ ఎన్నికల ట్రిబ్యూనల్ గారించిన తీర్పు అన్యాయమనీ, దానిని రద్దుచేయవలసినదని మీ. పుల్లారెడ్డి, శాసన్న గార్లు తరపున దాఖలైన రిట్ దరఖాస్తులను ప్రధాన న్యాయమూర్తి ఎల్. మీనాక్షి కరమిశ్రా, న్యాయమూర్తి ఎ. అప్పారావుగార్లతో కూడిన హైదరాబాదు హైకోర్టు విచారణ చేపట్టి తీర్పునిచ్చినట్లు తెలుస్తున్నది.

కాకినాడ ప్రముఖుల విజ్ఞాపన

(1 వ పేజీ తరువాయి)

విధానాన్నమనుసరించి అతి కీలక విశేషాధికారాలతో కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ పూర్వరచిమిగతా కార్యాలయాలన్నింటినీ తెలుగుజిల్లాలలో అక్కడక్కడ కొలకొల్పాలని శ్రీ వరదరాజులు పత్తాభాయగారు శ్రీ వాంఛూ గారికి సూచించారు.

ఈ విషయం వివరంగా తెలియడానికి వ్యవసాయశాఖను కాపట్లలోను వైద్యశాఖను గుంటూరులోను, ఇంజనీరింగు శాఖను రాజమండ్రిపట్టణాన్ని భవనేశ్వరంలోను, విద్యాశాఖను అనంతపురంలోను, తపిదంగా వివిధ శాఖలను తెలుగుదేశంలోని వివిధ ప్రాంతాలలో కొలకొల్పాలని శ్రీ పత్తాభాయగారు వివరించారు.

జిల్లా కమ్యూనిస్టుపార్టీ, పట్టణ కమ్యూనిస్టుపార్టీ, పట్టణ కార్మిక సంఘాల తరపున శ్రీయుతులు సి. కోరు, కాలాజీదాస్ ప్రభృతులు తమ విజ్ఞాపనలలో తాత్కాలికాంధ్ర రాజధాని కూడా ఆంధ్రరాష్ట్రంలోనే వుండాలని సూచించారు.

మద్రాసు తాత్కాలిక రాజధాని

మిగతా విజ్ఞాపనలలో మద్రాసు ప్రత్యేక కమిషనరు రాష్ట్రంగా యేర్పాటు చెయ్యాలనీ, మద్రాసులోనే తాత్కాలిక ఆంధ్ర రాజధాని కొలకొల్పాలనీ సూచించబడింది. ప్రత్యేకంగా సర్వీస్ కమిషన్, హైకోర్టులను ఏర్పాటు చేయాలని మాత్రం అన్ని విజ్ఞాపనలలోనువున్నది. మద్రాసు నవ్యాంధ్ర రాజధానిగా యేర్పాటు చేయబడకపోతే కాకినాడలో ఆంధ్రరాజధానిని కొలకొల్పాలని కొన్ని విజ్ఞాపనలలో సూచించబడింది.

(స్వ వి)

రాజమండ్రి విజ్ఞాపనలు

రాజమండ్రి, జనవరి 23: ఈ నెల ఉదయం స్థానిక ట్రాంకులర్సు బంగాళాలో సుమారు 20 రాయబార సంఘాలతో జస్టిస్ వాంఛూ సంప్రతింపులు జరిపారు.

ఈ నెల ఉదయం నుంచి, న్యాయమూర్తి వాంఛూగారు ట్రాంకులర్సు బంగాళాపదిని పశ్చిమగోదావరి కొన్ని మండల ముండి యువకులు, ప్రజాసోషలిస్టు పార్టీ నివాదాలున్న అట్టలతో, మద్రాసు నగరం కావాలనే నినాదాలతో వాంఛూ జిందాబాద్ అంటూ ఆ బంగాళా ఎదుటనే నిలబడి వున్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీ తాత్కాలికాధ్యక్షులు శ్రీయుతులు కొట్టాడి లింగరాజు, సత్యనారాయణ గారలు పోషలిస్టు యువజన సంఘం తరపున శ్రీ కె. వెంకటరావు, రామకృష్ణ జాతీయ యువజన సంఘం తరపున శ్రీమతి గిరిజాదేవి, మహిళా సంఘం తరపున శ్రీమతి వెంకటలక్ష్మి, పౌరక్షణ జాతుల సంఘం తరపున శ్రీ వి. పార్వతీశం, హిందీ ముస్లిం దూర్ పథ తరపున శ్రీ కె. రామారావు, దేవతా పారిశ్రామికుల తరపున శ్రీ వీరరాజా గారలు కాపాడంలో విషయంలో శ్రీ ప్రకాశంగారి వైఖరిని బలపరుస్తూ లిఖిత పూర్వక విజ్ఞాపనలు సమర్పించారు.

రాజమండ్రి పురపాలక సంఘంవారు ఈనెల 16వ తేదీన మద్రాసు నగరం ప్రత్యేక కమిషనరు రాష్ట్రంగా చెయ్యాలని చేసిన తీర్మానం ప్రతిని న్యాయమూర్తి వాంఛూగారికి పౌర్మన్ డాక్టర్ నాగేశ్వరరావుగారు అందజేశారు.

తాత్కాలికరాజధాని మద్రాసులో కొలకొల్పాలనీ, శాశ్వతాంధ్ర రాజధానిని రాజమండ్రిలో యేర్పాటు చెయ్యాలనీ వివరిస్తూ పట్టణ కాంగ్రెసు సంఘం తరపున శ్రీ ఎస్. పోతురాజు గారి జాబుకత్వాన ఒక విజ్ఞాపనపత్రం సమర్పించబడింది.

మద్రాసు శాసనసభ్యులు శ్రీ ప్రభాకరశాస్త్రి, స్థానిక కార్మిక సంఘం కిరాణా సంఘం, విద్యార్థి సంఘాల తరపున శ్రీ దాసోజు పాండి ధర్మారావు, శ్రీమతి అరజలిగారలు రాష్ట్రసమస్యలో కమ్యూనిస్టుల వైఖరిని బలపరుస్తూ, పి. జిల్లుడి ఇంజనీరు కాలేజీలను ధవళేశ్వరంవద్ద కొలకొల్పాలనే విషయం అదనంగా కలుపుతూ న్యా॥ వాంఛూ గారికి విజ్ఞాపనలను సమర్పించారు.

ప్రజాసోషలిస్టుల పార్టీ వైఖరిని బలపరుస్తూ రాజమండ్రి వాణిజ్య మండలి తరపున తమ వర్తి పున్నయ్యగారు విజ్ఞాపన సమర్పించారు. ఆంధ్ర రాష్ట్రంలోనే రాజధాని కొనసభ, కమ్నిలు రెండూ వుండాలంటూ మద్రాసు శాసనసభ్యులు శ్రీ రామకృష్ణ వెంకట రావుగారు ఒక విజ్ఞాపన సమర్పించారు.

మద్రాసు సమస్య యిప్పుడే పరిష్కరించాలనీ, హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర యేర్పడేవరకు మద్రాసులోనే ఆంధ్ర రాజధాని వుండాలంటూ ఘార్వర్డు బ్లాక్ పార్టీ పైర్మన్ శ్రీ పోలకోటేటు సూర్యప్రకాశ్ రావుగారికి విజ్ఞాపన సమర్పించారు.

ఆంధ్రోద్యమం చరిత్రను పూర్తిగా వివరిస్తూ శ్రీయుతులు ఇబటూరి నరసింహారావు, మంచిరాజు వీరరాజు గారలాక నివేదికను సమర్పించారు.

బళ్లారి జిల్లాలోని పుంజలి, హర్పనహళ్లి తుడిగి తాలూకాలతో సహా బళ్లారిజిల్లా అంతా ఆంధ్ర రాష్ట్రంలో చేర్చబడి, తాత్కాలిక రాజధానికూడా ఆంధ్రదేశంలోనే వుండాలంటూ శ్రీ కొడాలాల కృష్ణారావుగారొక విజ్ఞాపన సమర్పించారు.

ప్రస్తుత ముద్రాసురాష్ట్రంలోని నిర్వివాద తెలుగుప్రాంతాలన్నింటితో ముద్రాసు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం యేర్పరచాలంటూ స్థానిక న్యాయవాదుల సంఘంవారు విజ్ఞాపన సమర్పించారు.

ఆయా వ్యక్తులతోను, ప్రతినిధి వర్గాలతోను సూట్లాడడం పూర్తయిన తరువాత, తన అంతరంగిక కార్యదర్శి శ్రీ అగర్వాల్, జిల్లాకలెక్టరు గారలు వెంటరాగా ఆంధ్ర పేపరుమిల్సు భవనాలను, లంబిరిగిరిప్రాంతం, అర్బన్ కాలేజి కొత్తభవనాలను సందర్శించారు.

ఆ కళాశాల భవనంలోని వివిధ భాగాలను శ్రీ వాంఛూగారు పరిశీలించే సందర్భంలో వాటిలో కొన్ని ప్రభుత్వభవనాలను ఏర్పాటు చేయవచ్చునని శ్రీ భావరాజు కృష్ణారావుగారు శ్రీ వాంఛూగారికి సూచిస్తూండగా వైస్ చాన్సలర్ యగళ్వీశ్వరరావుగారు కలిపించుకొని కళాశాలభవనాలను విస్తృతంచెయ్యాలని 40 సంవత్సరాల పాటు పాటించిన ఆందోళనఫలితంగా ఈ భవనాలు పనికివచ్చునని వివరించారు. ఆ భవనాలు శ్రీ వాంఛూగారికి నచ్చినట్లు కనిపించిందట.

ఆ తరువాత పట్టణంలో వ్యాపారం జాగాజరిగే ప్రాంతాలను, గోదావరి ఆనకట్టను బ్రిడ్జిరోడ్ మీదిగైన బాటిని సందర్శించి ధవళేశ్వరానికి బయలుదేరి వెళ్ళారు.

ధవళేశ్వరంలో సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ సి. హెచ్. శేషవతారంగారు శ్రీ వాంఛూగారిని ఆనకట్టవద్దకు తీసుకువెళ్లి చూపించారు. అక్కడి బహిరంగసభ స్థలాలను, బొమ్మూరుగట్టును చూచి శ్రీ వాంఛూగారు కాకినాడకు బయలుదేరివెళ్లారు.

(స్వ వి)

"కడపను కూడా సందర్శించండి"

శ్రీ వాంఛూకు పురపాలక సంఘాధ్యక్షుని ఆహ్వానం

కడప, జనవరి 22: శ్రీ వాంఛూకు పర్యటన సందర్భంలో కడపను కూడ సందర్శించాలని రాజధాని హైకోర్టు విశ్వవిద్యాలయాల స్థాపనకు ఈ పట్టణం అనువుగా వుంటుందని తప్పక విన్నవించాలని, శ్రీ వాంఛూగారిని పట్టణపురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సుబ్బముద్దు రహంతుల్లా ఖాన్ బహదూర్ గారు కోరారు.

శ్రీ వాంఛూకు హరిజనసేవక సంఘం విజ్ఞాపన పత్రం

జిల్లా హరిజన సేవక సంఘం తరపున శ్రీ కె. వెంకటసుబ్బయ్యగారు న్యా॥ వాంఛూకు విజ్ఞాపనపత్రం సమర్పించారు. విశాలాంధ్ర ఏర్పడేవరకు మద్రాసే రాజధానిగా వుండాలనీ విడిగా మద్రాసు రాష్ట్రం యేర్పాటు చేయడం ప్రస్తుతానికి సాధ్యపడదనీ, ఆంధ్రులకు న్యాయమైన సమపరిహారం యిస్తేగాలనీ కాయల పీఠములో మైసూరు, మేజరు యిరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలనీ ప్రకాశం మంత్రివర్గంవారు 1946 లో గ్రామాభివృద్ధికి హరిజనోద్ధారణకు కేటాయించిన 1 కోటి యీ సూత్రంగా నిర్మించబడే ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వారికి అందజేయాలనీ వీరి విజ్ఞప్తి పత్రంలో కోరారు.

సిద్ధం సుబ్బన్నగారి విజ్ఞప్తి

విశాలాంధ్ర ఏర్పడేవరకు మద్రాసే మన రాజధాని అనీ, ఒక గవర్నరు, ఒక హైకోర్టు వుండాలనీ తదనుగుణంగా ప్రజలకు శ్రీ వాంఛూగారికి వినతి పత్రాలు సమర్పించాలనీ, సర్ అల్లాడి వంటి మేధావులే మద్రాసును చీఫ్ కమిషనరు రాష్ట్రంగా చేయమని కోరడం లో ఆంధ్రులు కోరికయేంత సబబైనదో తెలుస్తున్నదనీ, కడప జిల్లా ప్రజా పార్టీ కార్యదర్శి శ్రీ సిద్దం సుబ్బన్నగారొక ప్రకటనచేశారు. వీరి ప్రకటనలో కమ్యూనిస్టుల వైఖరిని ఖండించారు.

ఆంధ్రస్థానిక సంస్థల సభాతీర్మానాలు

(1-వ పేజీ తరువాయి)

నిర్ణయసభవారు యీ దిగువ తీర్మానం ఆమోదించారు.

"మద్రాసు నగరం చారిత్రికంగా, సాంఘికసాంస్కృతికంగా సైనికపరంగా, ఎల్లప్పుడూ ఆంధ్రదేశ అంతర్భాగంగానే వుండి వున్నది. నగరమునకు, చరిత్రగిరిరాజుల నగర్నరసుమదిరాజు పేరు పెట్టబడినది. రాయల్ ఛార్టర్ పనుపరించి, సెంట్రల్ మెంబరుగా, ముగ్గురు తెలుగు కాన్సిలర్లతో మద్రాసు కార్పొరేషన్ యేర్పాటు చేయబడింది. మద్రాసు నగరము తమిళనాడు అంతర్భాగమని కె. వి. వి. దేవికగారని కేంద్ర ప్రభుత్వముగాని చెప్పలేదు. 1926 లో సర్ శంకర్ నాయర్ గారు, కేంద్ర శాసనసభలో ప్రత్యేక తమిళరాష్ట్ర తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు గూడా, మదరాసు నగరము పైన ఆంధ్రులకు, తమిళులకు ఉమ్మడి హక్కున్నదని, నగరమును తమిళనాడులో చేర్చమని కోరుటకు హక్కు లేదని ఒప్పుకున్నారు. మద్రాసు రాష్ట్రమునకు మొదటగా ఎన్నికైన తెలుగు ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంగారు గూడా, మదరాసు తమిళనాడులోనిదిగానాని నగరమును, ఆంధ్రులు, తమిళులు పంచుకోవాలని గూడా సూచించారు. 1934 లో కాకినాడ రాజేంద్రప్రసాదుగారు, మదరాసులో జరిగిన అ. భా. జాతీయ కాంగ్రెసు మహాసభకు వచ్చిన ఆదాయంలో ఖర్చులుపోగా మిగిలిపడుబ్బును, ఆంధ్ర, తమిళ, రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు పంచి పెడుతూ తీర్పు యివ్వడం ద్వారా, నగరంపై ఆంధ్రులహక్కును గుర్తించారు.

1927 లో జరిగిన కాంగ్రెసు మహాసభకు ఖర్చులుపోగా మిగిలిన డబ్బును గూడా యిలాగే పంచడం జరిగింది. ధార్ కమిటీకూడా నగరంపై, ఆంధ్రుల, తమిళుల ఉమ్మడిహక్కును గుర్తించింది. ఇటీవల కార్పొరేషన్ ఎన్నికలప్పుడుగూడా, ఆంధ్ర తమిళ కాంగ్రెసు సంఘాలు సంయుక్తంగానే అభ్యర్థులను నిర్ణయించడం జరిగింది. పీటన్నింటినిబట్టి, మద్రాసు నగరం తమిళనాడులోనిదేనని కార్పొరేషన్ యిటీవల తీర్మానం చేయడం, పట్టనియమాలకు విరుద్ధమని యిలాంటి నిరాధారతీర్మానాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయాలని సభవారు తీర్మానం చేశారు.

విశాఖపట్నం ప్రముఖుల విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

కంతోనే ఆ విధంగా సూచిస్తున్నాము."

నాన్ గెజెటెడ్ ఉద్యోగుల విజ్ఞాపన

విశాఖపట్టణం నాన్ గెజెటెడ్ ఉద్యోగుల తరపున న్యాయమూర్తి వాంఛూకు సమర్పించబడిన విజ్ఞాపనలో (ఆంధ్ర హైకోర్టు కొందలయిన వాటికి కొనసాగిన ఉద్యోగుల కొరకు) ప్రస్తుత ముద్రాసు రాష్ట్రంలోని వివిధ శాఖలను విభజించే సందర్భంలో ఆంధ్ర నాన్ గెజెటెడ్ ఉద్యోగులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఒక వేళ తగినంతమంది ఉద్యోగులు లభించక పోయినట్లయితే ఇతర శాఖలలో అనుభవం, శక్తిసామర్థ్యాలున్న ఉద్యోగులను ఆ శాఖలకే తీసుకోవాలనీ, అప్పటికీ తగినంతమంది ఆంధ్ర ఉద్యోగులు లభించకపోయినట్లయితే, ఇతర శాఖల నుంచి, ఇతర రాష్ట్రాలనుంచి ఉద్యోగులను తాత్కాలికంగా తీసుకుని వారి చేత ఆంధ్ర ఉద్యోగులకు శిక్షణ ఇప్పించి, అటు తరువాత ఆంధ్ర ఉద్యోగులనే ఆయా ఉద్యోగాలలో నియమించాలని మరికొన్ని సూచనలు కూడా ఆ విజ్ఞాపనలో చేయబడినవి.

శ్రీ పెలిదండ్ల శ్రీనివాసరావుగారి విజ్ఞాపన

విశాఖపట్టణం, జనవరి 21: ముద్రాసులోనే తాత్కాలికాంధ్ర రాజధానిని కొలకొల్పడం, ముద్రాసునగరంలోని ఆంధ్రులకు రక్షణ కలిపించడం, నవ్యాంధ్రరాష్ట్రం బడ్జెటులో అయవ్యయాలను పరిశీలించడం, సమష్టి ముద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్రులు విడిచిపోయే సందర్భంలో వారికి కావలసిన పరిహారం ఇప్పించడం, ఆంధ్రులో నే నవ్యాంధ్ర శాశ్వత రాజధానిని కొలకొల్పడం మున్నగు విషయాలను విమర్శనాదృష్టితో పరిశీలిస్తూ శ్రీ పెలదండ్ల శ్రీనివాసరావుగారు న్యాయమూర్తి వాంఛూగారికొక విజ్ఞాపన సమర్పించారు. గాంధేయ దృక్పథంతో కేంద్రప్రభుత్వం పరిపాలన నిర్వహిస్తున్నంతవరకు దేశవిద్రవేషం విభిన్నం చేసే కార్యక్రమాలను ప్రోత్సహించరాదనే ముఖ్యమైనదాన ఆ విజ్ఞాపనలో వున్నది.

(స్వ వి)

మద్రాసులోనే ఆంధ్ర రాజధాని

అలావీలుకాకపోతే ఏలూరులో ఏర్పాటు చేయాలి

న్యాయమూర్తి వాంఛూకు

పశ్చిమ గోదావరి ప్రజల విన్నపం

ఏలూరు, జనవరి 21: ఈ నాయకులం న్యాయమూర్తి కె. ఎస్. వాంఛూ విజయవాడనుండి రైలులో ఏలూరు మీదుగా బెజ్వాడనం దర్శనంలో, ఏలూరుస్టేషనువద్ద వేలకొలది ఏలూరు పౌరులు వారినికలసికొని న్యాయగతం చెప్పారు. స్టేషనువద్ద హాజరైన వేలాది జనంలో అధికసంఖ్యాకులు ఆంధ్ర రాజధాని మద్రాసులో ఉండాలని కోరకలవేశారు. ఒకభాగం విజయవాడలో ఉండాలని కోరకలవేశారు.

స్టేషనువద్ద శ్రీ వాంఛూ గారికి పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘం తరపున శ్రీ ముల్లి రెడ్డి శేషగిరి రావుగారు, పశ్చిమ గోదావరి ప్రజా సోషలిస్టుపార్టీ తరపున శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ, శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారంగారు, ఏలూరు, పౌరుల తరపున శ్రీ పోగరాజు బుచ్చి రామయ్యగారు, ఏలూరు పురపాలక సంఘాధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీ దామరాజు వెంకట్రావు, శ్రీ రాజవాల గోపాలరావు నాయుడుగార్లు, శ్రీ మాగంటి సీతారామదాసు, ఎం. ఎల్. ఎ. శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు ఎం. ఎల్. ఏ. గార్లు, శ్రీ జె. మెకాటిక్ ఫ్లూహెంట్సు యూనియన్ తరపున శ్రీ వి. సుబ్బారావుగారు, పశ్చిమ గోదావరి జర్నలిస్టుల అసోసియేషన్ తరపున శ్రీ యం. చంద్రశేఖర్ గారు, ఏలూరు డివిజన్ మోటారు ఎంప్లాయీస్ యూనియన్, పశ్చిమ గోదావరి మోటారు కార్మికుల తరపున శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు వగైరాలు విజ్ఞాపనలు సమర్పించారు.

పెంతోలు మొదలగు రాంకులు సమర్పించినవారందరూ, ఆంధ్రరాజధాని, మద్రాసులో ఉండాలనీ, మద్రాసును చీఫ్‌కమిషనరు రాష్ట్రంక్రింద చేయాలనీ కోరారు. శ్రీ దామరాజు వెంకట్రావు, శ్రీ దా. గోపాలరావు, శ్రీ మూ. సీతారామదాసు, శ్రీ మ. రామేశ్వరరావుగార్లు సమర్పించిన మెమొరాండములలో, ఏకారణం చేతనైనా మద్రాసులో రాజధాని ఏర్పాటు చేసే వీలులేకపోతే, ఏలూరులో రాజధాని ఏర్పాటు చేయాలనీ, ఏలూరుకు అన్ని సౌకర్యాలూ ఉన్నాయనీ అన్నారు.

జస్టిస్ వాంఛూ సమాధానమిస్తూ, తాము మొదలారాండా అన్నీ జాగ్రత్తగా విచారించి, తమ ఆంధ్రదేశ సంచారం ముగిసిన తర్వాత ప్రభుత్వానికి తమ సలహా సూచించినదని తోచిన విధంగా సలహాయిస్తూ రిపోర్టుపంపుతామని అన్నారు. వచ్చినవారిలో ఒక భాగం ఆంధ్రరాజధాని విజయవాడలోనే ఉండాలని ఎడతెగకుండా కోరకలు వేయడం గమనించి, జస్టిస్ వాంఛూ పారితో "నేను విజయవాడ అంతా చూచాను. యిప్పుడక్కడ ఉండే వసతున్నాను. మీరా విధంగా విజయవాడే అని అరచినందువల్ల ఏమి ప్రయోజనం" అని అన్నారు.

పదవులేటలో కూడ చాలామంది జనులు, ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ వారు, వారి అధికసంఘాలకు సంబంధించినవారూ శ్రీ గారపాటి సత్యనారాయణ ఎం. ఎల్. ఏ. నాయకత్వాన జస్టిస్ వాంఛూను కలసికొని, ఆంధ్రరాజధాని విజయవాడలో ఏర్పాటులు చేయకలసినదని కోరారు.

(స్వ వి.)

తెలంగాణాను కూడ చేరిస్తేనే ఆంధ్రరాష్ట్ర సంపూర్ణ సౌష్ఠవం

దీనికి నిరంతర కృషి అవసరమని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 23: హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు దేవులపల్లి రామానుజరావు, హైదరాబాదు డెప్యూటీ మేయరు మీర్ అహ్మదాలీఖాన్‌గార్లు ఒక సంయుక్త ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు. "హైదరాబాదులో వి. ఆంధ్ర ప్రాంతాలుకూడ చెరకపోతే, ఆ పరిణామమున్న ఆంధ్రరాష్ట్రం, తక్కిన భాషారాష్ట్రాల నిర్మాణానికి ప్రాతిపదికగా కాంగ్రెసువారు ఇటీవలనే చెప్పినట్టి సుస్థిరత్వాన్ని గడింపజాలదు. కాబట్టి, అవతరించనున్న ఆంధ్ర రాష్ట్ర సుస్థిరత్వానికే కాక, మహారాష్ట్ర, కర్ణాటకాది తక్కిన భాషా రాష్ట్రాల నిర్మాణానికి మార్గం సుగమమయ్యేందుకు గూడ హైదరాబాదులోని ఆంధ్ర ప్రాంతాలనుగూడ ఆంధ్ర రాష్ట్రంలో చేర్చడానికి ముక్తకంఠంతో కృషిచేయాలి. అటువంటి భాషా రాష్ట్రాల నిర్మాణం కేంద్ర ప్రభుత్వానికి ఎంతో బలం చేకూర్చగలదు."

అమెరికాకు భారత శాంతి రాయబారము

ముల్క్‌రాజ్ ఆనంద్ సూచన

బొంబాయి, జనవరి 23: అంతర్జాతీయ కైమ్యుత్యమును తొలగించి, ప్రపంచంలో శాంతి యేర్పరచాల్సిన అవసరతను అమెరికనులకు నచ్చజెప్పడానికి భారతదేశము, బుద్ధకుశలురను కొందరను అమెరికాకు పంపాలని సుప్రసిద్ధ భారతి రచయిత, అంతర్జాతీయశాంతి బహుమానపు శేత అయిన శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్ నొడిక్కడ సూచించారు. "భారతీయ ప్రతిష్ఠంభనమును తొలగించడానికి భారత దేశం చేసిన కృషిని వియత్నాం శాంతి పథకు వచ్చిన ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచ శాంతికొరకు దేశం కృషి సాగించాలి" అని వియత్నాం శాంతి పథసుండి తిరిగి వచ్చిన ఆనంద్ అన్నారు.

అరెస్టయిన పోలీసు భటులలో 84 మంది విడుదలకు ఉత్తర్వు

ఆఫీసర్లపై దౌర్జన్యంచేసిన 55 మందిపై చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటుకోర్టులో చార్జిషీటు దాఖలు

మదరాసు, జనవరి 23: నగరపోలీసులు తీసుకున్న పుచ్చుకోరాదని ప్రోత్సహించినందుకు జనవరి 8వ తేదీని అరెస్టు చేయబడిన 84 మంది పోలీసు భటులను వదిలివేయవలసిన ఉత్తరవు చేయబడింది. వీరుగాక యీ ఉద్యమం సందర్భంలో పోలీసు ఆఫీసర్లమీద తిరగబడి అల్లరిచేసి దౌర్జన్యములకు గడగింపజేసిన కేసులకు అరెస్టు చేయబడిన 55 మంది పోలీసు భటులమీద రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు వద్ద నిన్న చార్జీలు మోపబడ్డాయి.

పోలీసు భటుల సంఘ కార్యవర్గ సభ్యులు 51 మందిని మాత్రం బేషరతుగా విడిచిపెట్టడానికి క్రింద నిర్బంధములు సూచించియున్నారు. శేషాశేషణలు జరిగిన 55 మంది నూరుబట్టుగా విధిజింపబడియున్నారు. మొదటిరెండుబట్టుమీద విచారణ శుక్రవారం తేదీన జరుగుతుంది. వారందరిని బెయిలు మీద వదలవలసినదని వారి తరపున న్యాయవాదులు కోరగా రూ. 500 వ్యక్తిగత పూచీ మరి రూ. 500 వేల వ్యక్తుల పూచీమీద మేజిస్ట్రేటు వారికి బెయిలు యివ్వాలి.

విడుదల చేయబడిన పోలీసులు

మద్రాసు, జనవరి 23: నేరం చేసినట్లు బుజువు కానందున విడుదలకు చే

ఉపాధ్యాయుల ప్రావిడెంటు నిధి

సేవింగ్సు సర్టిఫికెట్లుగా మార్చుకోవలసిందని సలహా

కడప, జనవరి 19 స్థానిక రామకృష్ణ హైస్కూలు ప్రధానోపాధ్యాయుల శ్రీ శ్రీనివాసులుగారి అధ్యక్షతన స్కూలు ఆవరణలో యీనెల 16వ తేదీన బహిరంగసభ జరిగింది. సేవింగ్సు సర్టిఫికెట్లు కడప ప్రాంతపు అర్బన్ కలెక్టరు శ్రీ వెంకటరమణగారు దయచేస్తూ ఉపాధ్యాయులు తమ ప్రావిడెంటు నిధిని సేవింగ్సు సర్టిఫికెట్లుగా మార్చుకుంటే లాభదాయకమనీ అవిభక్తంగా చేయవలసిందనీ విజ్ఞప్తి చేశారు. అధ్యక్షులు కూడ యీ సూచనను బలపరిచారు.

టెలిఫోన్ సౌకర్యాలు కలిగించాలని అభ్యర్థన

కడప రైల్వేస్టేషనవద్ద ఎలెక్ట్రిక్ పవర్ హౌసువద్ద ప్రజలకు టెలిఫోన్ సౌకర్యాలు కలుగజేయాలని అధికారులను కోరుతూ రిపబ్లిక్ క్లబ్ వారు యిటీవల తీర్మానించారు.

ముద్దాయి విడుదల

తన భార్య శీలం శంకించి, నాగూరు బాయపురెడ్డి అనే వ్యక్తిని గిడ్డంగిపల్లెలో 1952 జూన్ 8వ తేదీన కాల్చి చంపాడనే నేరంమీద అరెస్టుకాబడ్డ కూచిరెడ్డి పెదకొండారెడ్డి అనే వ్యక్తిపై ఆరోపణ ఋజువుకాలేదని అతని విడుదలచేస్తూ కడప సెషన్స్‌జడ్జి పి ఎ. కాజరత్ గారు తీర్పుచెప్పారు.

నిందితుల విడుదల

హత్యచేయడానికి ప్రయత్నించాడనే నేరంపై అరెస్టుకాబడ్డ లక్కిరెడ్డి వెంకటరెడ్డి అనే వ్యక్తిని యీ ప్రయత్నానికి పాయంచేశారని ఆరోపించబడ్డ మరో యిద్దరిని విడుదల చేస్తూ కడప సెషన్స్ జడ్జి తీర్పుచెప్పారు. శేషన్న అనే వ్యక్తి త్రాగివస్తుండగా ముద్దాయి అతిన్ని జమ్మలనుదురులో ఒక నూతిదగ్గర పడిచాడని, యీ ప్రయత్నంలో మరి యిద్దరు అతనికి సహకరించారని నేరారోపణ చేయబడ్డారు. ఒక స్త్రీ విషయమై యీ తగాదా వచ్చింది.

మిషనరీల గౌరవార్థం విందు

పట్టణ సామాజిక చర్చి సభ్యులు నేడీన గౌరవ మిషనరీలైన శ్రీ ఎ రంపస్, శ్రీమతి జి యం గౌరవార్థం విందుచేశారు. శ్రీ కోల్ గారు ప్రసంగిస్తూ వీరిద్దరు స్థానికంగా సామాజిక చర్చీలకు లోబ్బి నిర్వహించడంలో చేసిన సేవ ప్రశంసించారు. అంతర్జాతీయ సామాజిక చర్చీల సమితికి స్థానిక చర్చిని అనుబంధంగా జేయడంలో ఎంతో కృషిచేశారని కొనియాడుతూ, ఉర్దూ భవనాలు వసతిసౌకర్యాలు కలుగజేయాలనీ కోరారు. పిదప శ్రీయుతులు జాన్ మోసెస్, జ్ఞానప్రకాశం గార్లు ప్రసంగించారు. శ్రీ రత్నప్ గారు ప్రసంగిస్తూ తమను గౌరవించినందుకు కృతజ్ఞత తెలిపారు. (స్వ వి)

భగవంతుడు ప్రేమస్వరూపుడు

శ్రీ ఫ్రైగారి అభిభాషణ

బిఛరావుపేట, జనవరి 18 "భగవంతుడు ప్రేమస్వరూపుడు అంతా ఆయన బిడ్డలే తనబిడ్డల్ని భగవంతుడు ప్రేమతో చూచుకుంటాడు" అంటూ అమెరికా యునైటెడ్ బ్రూథరన్ చర్చి అధ్యక్షులు శ్రీయత్ సి ఫ్రైగారు ఇటీవల జరిగిన బహిరంగసభలో వుద్బోధించారు. స్థానిక క్రైస్తవులు వారి గౌరవార్థం ఈ బహిరంగసభ ఏర్పాటు చేశారు. శ్రీ ఎ యం గోపాల్ గారు అధ్యక్షత వహించారు. శ్రీ ఫ్రైగారు శైలిలోని ప్రార్థనలు చదివారు.

ఎ బి యస్ క్లబ్బు సర్వసభ్య సమావేశం

విడదవోలు, జనవరి 16 స్థానిక ఎ బి యస్ క్లబ్బు సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీన జరిగింది. గత సంవత్సరం జమాఖర్చులు, క్లబ్బు అధ్యక్షుల వారిగల కార్యక్రమాల ఎమితి అవాన తిరువాత క్రొత్త సంవత్సరానికి క్లబ్బు అధ్యక్షులుగా శ్రీ బి వి వరప్రసాదం గారు, డా॥ ఎస్ రామదాసు, శ్రీయుతుల జగన్నాథం గారలు కార్యదర్శులుగాను ఎన్నికైనారు. స్వ వి

మద్రాసు నార్తు పోస్టల్ సర్కిల్ ఏర్పాటుచేయాలి

మచిలీపట్టణం, జనవరి 16 వెంటనే మదరాసు నార్తు పోస్టల్ సర్కిల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక తంతితపాలా వర్కర్ల యూనియన్ వారు జవాబ్ పెడ్ పబ్లిస్డ్ పోస్టాఫీసు ఆఫీసు ఈరి అధ్యక్షతన యీ నెల 11వ తేదీన సమావేశమై తీర్మానించారు. న్యాయమూర్తి వాంచూగారు ఇక్కడకు వచ్చే సందర్భంలో వారికొక వినతిపత్రం సమర్పించాలనీ కూడ తీర్మానించారు. శ్రీపొట్టి శ్రీరాములుగారికి జోహారులర్పించారు. (స్వ వి)

రాజమండ్రి టౌనింగుకాలేజి అభివృద్ధి చెయ్యాలని అభ్యర్థన

రాజమండ్రి, జనవరి 16 ఆంధ్రదేశంలో కాకినాడలో విద్యాభోధన కవలసిన ఉపాధ్యాయులను తయారుచేసే ఏకైకసంస్థ అయిన రాజమండ్రి ట్రైనింగుకాలేజి ప్రస్తుతావసరాలకు మాత్రం చాలడంలేదనీ, దాని అభివృద్ధి విషయమై ప్రభుత్వంవారు ఇతోధికశ్రద్ధ వహించాలనీ నెల్లూరు జిల్లా టీచర్సుగిల్డు కార్యదర్శి శ్రీ ఎస్ సుందరరాజారావుగారొక ప్రకటన చేస్తున్నారు.

రొంపేరు భూముల విషయమై రాయబారం

చిలకలూరిపేట, జనవరి 16 రొంపేరు భూములలోని 400 ఎకరాలలో చినగరిజాంబహుళార్థ సాధక సహకార సంఘంవారు రెండుసంవత్సరాలనుంచీ సాగుచేస్తున్నారు. వాటికి వెంటనే ఆయా రైతులపేరిట పట్టాలు ఇప్పించవలసిందిగా పదరుసంఘం అధ్యక్షులు, డైరెక్టరు బాపట్లకోఆపరేటివ్ డ్యూటీ రిజస్ట్రారుగారి వద్దకు రాయబారం పోగా ఆయన తాము చెప్పకున్న విషయాలను పాలధారవంగా విని న్యాయం జరిపించగలమని హామీయిచ్చినట్లు ఆ సంఘం అధ్యక్షులు శ్రీ టి వంకటేశ్వర్లుగారు ప్రకటిస్తున్నారు.

బ్రిటన్ - పర్షియా నూనె తగాదా

మంత్రివర్గానికి ఈడెన్ నివేదిక

లండన్ జనవరి 23 ఆంగ్లో - ఇరానియన్ నూనె తగాదా పరిష్కారానికి విదేశాంగమంత్రి అంథోనీ ఈడెన్ బ్రిటిషు మంత్రివర్గానికి నివేదించారు. ఇరాన్ ప్రధాని డా॥ మొసాదిక్ అమెరికన్ రాయబారిలాయ్ హెండర్సన్‌ల మధ్య శోమవారంనాడు జరిగిన సంభాషణల నివేదిక ఈడెన్‌కు యిప్పుడే చేరింది. అంతర్జాతీయ నూనె కంపెనీల ద్వారా ఇరానియన్ నూనెను ప్రపంచమార్కెట్లకు సరఫరాచేయడం మళ్లీ ప్రారంభించే ఒక పథకంపై అమెరికన్ రాయబారి డా॥ మొసాదిక్‌తో చర్చలు జరుపుతున్నాడు. తమకు పరిహారం యిచ్చిన తరువాతనే అంతర్జాతీయ నూనె కంపెనీలు ప్రపంచమార్కెట్లకు నూనె ఎగుమతి చేయాలని ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెనీ కోరుతున్న కోర్కెను అంగీకరించాలని ఈ పథకం పట్టుపట్టుతున్నట్లు తెలుస్తున్నది. ప్రధానిచర్చలు జరపకాలో విశ్రాంతిపుచ్చుకుంటూ వుండడంవల్ల ఈమంత్రివర్గసభికు ఉపప్రధాని అయిన ఈడెన్ అధ్యక్షత వహించాడు. గతవారం ప జర్మనీయందలి బ్రిటిషు సైనికాధికారులు 7 గురు మాజీనాజీ వాయకులను అరెస్టుచేసినప్పుడు దొరికిన పత్రాలను గూర్చి జర్మనీయందలి బ్రిటిషు హైకమిషనరు నివేదికపంపాడు. ఈనివేదికను మంత్రివర్గం పరిశీలించింది.

ఇటలీనౌకలో పర్షియన్ పెట్రోలు రవాణా

కైరో, జనవరి 21 నిన్న అబుదాన్ రేవులో 5000 టన్నుల పెట్రోలు పీపాలు వేసుకొని బయలుదేరిన ఇటాలియన్ నౌక మిరియెల్లా రోజ్ మేరీవలె బ్రిటన్‌వారికి పట్టుబడిపోదనీ అది తన గమ్యస్థానాన్ని (ఇటలీలోని ఒకానొక రేవును) సురక్షితంగా చేరుకోగలదని తాము ఆశిస్తున్నామనీ, మాజీ పెట్రోలు కమిషన్ సభ్యుడు కజంపాస్పీ ప్రకటించాడు.

బ్రిటన్ మహాచేస్తే ఏం చెయ్యవచ్చంటే ఇటలీలో ఆ నౌకమీద దావా చేయటం, అట్లా దావా వేసిన మాకేమీ భయంలేదు, ఎందుచేతనంటే ఇటాలియన్ కోర్టులు కొన్ని యితర దేశాల కోర్టులవలె పక్షపాతం చూపించేరకంవి కావని మాకు నమ్మకంవుంది.

గోమరేశ్వరుని మహా మస్తకాభిషేకం

మార్చి 5వ తేదీనాటికి తప్పదు

బెంగుళూరు, జనవరి 22: శ్రావణ బెళగోళాలో కొండమీదవలసియున్న జైనతీర్థం కరుడు గోమతేశ్వరుని మహామస్తకాభిషేకం మార్చి 5వ తేదీనాడు తప్పకుండా జరుగుతుంది. మరి యిక దీని వాయిదామాట అంటూ ఉండదని యం హెచ్. షా గారు ఇవాళ చెప్పారు. కొన్ని వెలలక్షితం మైసూరు ప్రభుత్వం నియమించిన 'మస్తకాభిషేక సంఘం'లో షా గారు సభ్యులు.

ఈ ఉత్సవం ఫిబ్రవరి 5వ తేదీన పెట్టుకొని ఉండినారు కాని ప్రభుత్వ భూగర్భతత్వ శాఖవారు ఆ విగ్రహానికి ఏవో మరామతులు కావలెనన్నందున, అందుకై ఈ ఉత్సవం ఒక నెలరోజులు వాయిదాపడింది.

ఈ అభిషేక ఉత్సవంతోపాటే ప్రపంచ అహింసా ప్రచారసభ, అఖిల భారత జైన మహాసభ, అఖిలభారత జైన మహిళా మహాసభకూడా జరుగుతాయని షాగారు చెప్పారు. ఒక సాంస్కృతిక, మతవిషయక ప్రదర్శనంకూడా ఉంటుందట.

12 ఎండ్ల కొకసారి జరిగే ఈ మహోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 18వ తేదీవాడు ప్రారంభిస్తే 15 రోజులు కొనసాగుతుంది. అసలు అభిషేకోత్సవం మార్చి 5వ తేదీన జరుగుతుంది.

దేశంలో ఉన్న మొత్తం 28 లక్షల జైనులదైకీ కనీసం 4 లక్షల మందైనా ఈ ఉత్సవానికి హాజరవుతారని అనుకొంటున్నారు. అంతేగాక యిప్పటికే ఇవ్వబడిన వివరాలకు తగినట్లు ఏర్పాటులు చురుకుగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవానికి అధమపక్షం 2 లక్షల రూపాయల ఖర్చవుతాయని అంచనా వేశారు.

కాశ్మీర్ ఆక్రమణకు పాకిస్తాన్ కుతంత్రాలు

ఏకమై ప్రతిఘటించాలని ముఖ్యమంత్రి అబ్దుల్లా ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 22 ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యర్యాన ఈ వేళ యిక్కడ జరిగిన ఒక బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ, కాశ్మీర్‌ను ఆయుధబలంతోనే కాక దుష్ప్రచారంతో కూడా స్వాధీనపరుచుకోవాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదనీ, ఈ ప్రయత్నాన్ని ఇండియాలోని వివిధవర్గాలు ఏకమై ప్రతిఘటించాలనీ, కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా హెచ్చరిక చేశారు.

ఇండియాలో వివిధవర్గాలమధ్య సామరస్యాన్ని ఐకమత్యాన్ని సెలకొల్పడం ఒక్కటే పాకిస్తాన్ ఈ పతింత్రాన్ని విఫలం చేయడానికి మార్గం అని ఆయన అన్నారు.

కాశ్మీర్ వివాదమూలంగా ఇండియా ఆర్థిక వ్యవస్థ చితికిపోతోందనీ, ఇండియా ఈ భారాన్ని త్వరలో వదలించుకోవటం మంచిదనీ, అదే ఒకరకమైన దుష్ప్రచారం యిటీవల తిరుచువిసబడుతోంది.

ఇండియా కాశ్మీర్‌ల సఖ్యత హృదయసంబంధికాని అర్థసంబంధి కాదనే విషయం పాకిస్తాన్ ముఖ్యంగా గుర్తించాలి. ఈ కాశ్మీర్ వివాదను ఇండియాలోని రాజకీయపక్షాలు తమ స్వార్థ నిర్వహణం కోసం వినియోగించుకోకూడదనీ, కాశ్మీర్‌లో ఇండియా పరాజితమైతే, అది యేదో ఒకానొక పక్షానికే కాక అన్నిపక్షాల ప్రతిష్ఠకు హానికరమనీ, షేక్ అబ్దుల్లా హెచ్చరిక చేశారు. కాశ్మీర్ సమస్యను భద్రతామండలినుంచి ఉపసంహరించాలనే వాదాన్ని ఖండిస్తూ, అట్లా అనివాదను ఉపసంహరించటం, అంతర్జాతీయంగా ఇండియా సంపాదించుకున్న పేరు ప్రతిష్ఠలన్నిటికి చేతులారా నీళ్లు వదులుకోవడమే అవుతుందనీ, అదీ కాక అది సంగుగా తీసుకొని పాకిస్తాన్ వెంటనే భద్రతామండలి చేతి ఇండియా పరోక్షంలో తన కనుకూలమైన తీర్మానం గూడా చేయించుకొనే పరిస్థితి ఏర్పడుతుందనీ ఆయన అన్నారు.

న్యాయం సత్యం మనపక్షానవుంధని మన నమ్మకం అయినప్పుడు భీరువులవలె భద్రతామండలినుంచి ఈ సమస్యను మనపేల ఉపసంహరించుకోవాలి అని షేక్ అబ్దుల్లా ప్రశ్నించారు.

ప్రజాపరిషత్తు సాగిస్తున్న ఉద్యమాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఎవరికి పారతంత్ర్యం నుంచి విముక్తి కల్పించడానికి ఎకలళ్ళ తులను తాము ధారపోశామో, అట్టివారి మీదనే యిప్పుడు శిక్షలువిధించవలసి వస్తున్నందుకుతాను చాలా విచారిస్తున్నానని, శాంతిభద్రతల సంరక్షణ నిమిత్తం ఈ చర్యలు తప్పనిసరి అవుతున్నాయనీ ఆయన అన్నారు.

గుడివాడ కళాశాల విద్యార్థుల సమ్మె

గుడివాడ జనవరి 23 స్థానిక కళాశాల విద్యార్థులంతా నిన్నటి నుంచీ సమ్మెచేస్తున్నారు. 21వ తేదీన ఎసెంబ్లీ క్లాసులో అలరిగా ప్రవర్తించిన, కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షుడుగా ఉన్న ఒక విద్యార్థిపై ప్రిన్సిపాల్ చర్యతీసుకొని అతనిని సస్పెండు చేయడమే యీ సమ్మెకు ముఖ్యకారణం.

ఆరోజు పాయంకాలం, క్లాసు గదినుండి ప్రిన్సిపాల్ ఆఫీసు గదికి వస్తుండగా, త్రోవలో విద్యార్థులు ప్రిన్సిపాలును కొంత అడ్డగించి, సస్పెన్షన్ ఉత్తర్వును ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

తేపరతుగా యీ సస్పెన్షన్ ఉత్తరువును ఉపసంహరించుకోవాలని, డిటెన్షన్‌లను రద్దు చేయాలని, కోరుతూ సమ్మెనోటీసు జారీచేశారు. ఇందుకు ప్రిన్సిపాలుగారు సస్పెండు చేయబడిన విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు పక్షమంగా ప్రవర్తిస్తానని హామీయిచ్చవలెనని కళాశాలలో డిటెన్షన్ పద్ధతి లేదు, కాని, విశ్వవిద్యాలయ నిబంధనల ననుసరించి, సెలెక్షన్లలో తప్పిన విద్యార్థుల నిమిత్తం, అదైనా ఏసబ్జెక్టులో తప్పారో, ఆ సబ్జెక్టులలోనే, ఫిబ్రవరి 15 తేదీ ఆ ప్రాంతాల ప్రాగ్రెస్ పరీక్షలు జరుపబడునని, అందులో ఏదైనా అభివృద్ధి కన్పరచినట్టయితే ఆవిద్యార్థులలో గూడా పబ్లిక్ పరీక్షలకు పంపడం జరుగుతుందని, సమాధానం వ్రాశారు. కాని విద్యార్థులు యీ సమాధానముతో తృప్తి పడలేదు. తమ కోర్కెలు వెంటనే పట్టుదలతో సమ్మెచేస్తున్నారు. నిన్న పాయంకాలం ఊరేగింపు, విద్యార్థి కార్యచరణ సంఘాధ్యక్షుని ఆధ్వర్యాన బహిరంగసభజరిగాయి. తమకోర్కెలు వెంటనే వరకు, ఏ మైన సమ్మె సాగించి తీరాలనిండేనని విద్యార్థులు ఉపన్యాసాలు చేసారు.

భద్రతామండలి తీర్మానం సమస్యా పరిష్కారానికి తోడ్పడదు

తిరిగి త్రిపక్ష సంప్రతింపులకు ఆయత్తమవుతున్న కాశ్మీర్ మధ్యవర్తి డా. గ్రాహం భావం

న్యూయార్కు, జనవరి 22 కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి తిరిగి భారత పాకిస్తాన్ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపేనిమిత్తం మధ్యవర్తి ఫ్రాంక్ గ్రాహం కొత్త ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఈ ప్రతిపాదనలకు డిసెంబరులో భద్రతామండలి ఆమోదించిన ఆంగ్లో-అమెరికను తీర్మానం ఆధారం కాదని, యు పి వి విలేఖరి వ్రాస్తున్నాడు.

భారతప్రతినిధి శ్రీ తేజేశ్వరదయాల్, పాకిస్తాన్ ప్రతినిధి చౌధరీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌లతో జరిపిన సంప్రతింపులపై గ్రాహం రేపు భద్రతామండలికి ఒక నివేదికను సమర్పించగలరు.

భద్రతామండలి ఆదేశానుసారం డాక్టరు గ్రాహం భారత, పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులతో వచ్చే మూడు రోజులలో జనీవాలో సంప్రతింపులు ప్రారంభింపవచ్చునని సమితి పరిశీలకులు సూచిస్తున్నారు. భద్రతామండలి డిసెంబరు 21 తీర్మానం ప్రాతిపదికగా సంప్రతింపులలో పాలొనడానికి భారత ప్రభుత్వం ఎంతమాత్రం అంగీకరింపదని క్రిందటివారం భారతీయ ప్రతినిధులు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. క్రిందటి దఫా జనీవా సంప్రతింపులు ఏదశలో ఆగిపోయినవో, అక్కడ్నించి తిరిగి పాగించడానికి భారత ప్రభుత్వానికి అభ్యంతరం వుండదని స్పష్టం చేయబడినట్లు కూడా తెలుస్తున్నది.

కేవలం భద్రతామండలి డిసెంబరు తీర్మానాన్ని పట్టుకు కూర్చుంటే ప్రయోజనం ఏమీ వుండదని డాక్టర్ గ్రాహం భారతి, పాకిస్తాన్ ప్రతినిధులకు సమర్పించిన కొత్త ప్రతిపాదనల సందర్భంలో ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

జనీవా సంప్రతింపులు ఎక్కువగా భారత-పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య నేరుగనలవని, అందుకు తగినట్లుగా పరిస్థితులను కల్పించాలని డాక్టర్ గ్రాహం భద్రతామండలికి సూచింపవచ్చును. జనీవా సంప్రతింపులు ఏ ధోరణిలో జరుగుతేనో ఇప్పుడే డాక్టర్ గ్రాహం భద్రతా మండలికి సూచింపకపోవచ్చును. భద్రతామండలి ఫిబ్రవరి 26 వారంవరకూ తిరిగి సమావేశం కాకపోవచ్చును. అప్పటికి డాక్టర్ గ్రాహం జనీవా సంప్రతింపులపై సమగ్ర నివేదికను సిద్ధం చేయవచ్చునని ఊహించబడుచున్నది.

నజీబ్ ప్రభుత్వంపై కుట్రపన్నిన సైనికోద్యోగికి మరణశిక్ష

కైరో జనవరి 22 జనరల్ నజీబ్ ప్రభుత్వంమీద కుట్రపన్నిన నేరానికిగాను లెఫ్టెనెంట్ కర్నల్ మహమ్మద్ హస్సా ఎల్ దమాన్హూరీకి మరణశిక్ష విధించవలసిందిగా మిలిటరీకోర్టు తీర్పు చెప్పింది.

మహమ్మద్ హస్సా తమ్ముడైన కాప్టెన్ హస్సా రిఫాత్ సైన్యంనుంచి బర్తరఫు చేయబడ్డాడు. మిలిటరీకోర్టు ఆయనకు 5 ఏండ్ల కారాగార శిక్షగూడా విధించిందిగాని జనరల్ నజీబ్ ఆశిక్షను రద్దుచేశారు.

మొదట అనుకున్న ప్రకారం అయితే లెఫ్టెనెంట్ కర్నల్ మహమ్మద్ హస్సా ఎల్ దమాన్హూరీని ఈ ఉదయమే తుపాకితో కాల్చి చంపివేయవలసింది. కాని ఇప్పుడు ప్రభుత్వం ఆయనపై ఈ శిక్ష జనవరి 26వ తేదీవరకు వాయిదా వేయడానికి నిశ్చయించినట్లుగా సైనిక కార్యాలయ ప్రతినిధి కాప్టెన్ అబ్దేల్ షకేర్ ప్రకటించాడు. అంటే స్వాతంత్ర్యోత్సవాలు పూర్తి అయిన అనంతరం శిక్ష అమలు జరుపబడుతుందన్నమాట. దమాన్హూరీపై విధించబడిన మరణశిక్షను జనరల్ నజీబ్ జీవితాంత కారావాస శిక్షలోకి మార్చివేశారనే వదంతి నిరాధారమైనదనిగూడా పేర్కొన్నారు.

రాజమహేంద్రవరమునందు వివిధస్థలాల వరిశీలన సందర్భంలో న్యాయమూర్తి శ్రీ శైలపతి వాంచూ అర్జున కళాశాల నూతన భవనాలను సందర్శిస్తున్న దృశ్యము



రాజమహేంద్రవర పురప్రముఖులతో న్యాయమూర్తి శైలపతి వాంచూ దంపతులు.

మదరాసును కమీషనర్ రాష్ట్రం చేయకపోతే

ప్రత్యక్షచర్యకు సంకల్పం

మచిలీపట్నం, జనవరి 23 ఆంధ్ర రాష్ట్రం నిర్మాణంతోపాటు, మద్రాసు నగరాన్ని లీక్ కమీషనర్ రాష్ట్రం చేయవలెనే ప్రజాభీష్టాన్ని ప్రభుత్వం మన్నించకపోతే, అహింసాయుత చర్యలకు పన్నుల్లు కొనవలెనని, యిందుకుగాను వాల మంచి వాలంటీర్లుగా చేరాలని, విజయవాడపురపాలక సంఘాధ్యక్షులు డా॥ టి వి ఎస్ ఫలపతిరావుగారు, బుధవారం రాత్రి పటణప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల సభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు. స్థానిక సంస్థలన్నింటిమండి, సభ్యులు రాజీనామా చేయడంగూడా, యీ చర్యలలో ఒకటిని తెలుస్తున్నది. (స్వ వి)



న్యాయమూర్తి వాంచూ రాక సందర్భంలో గుంటూరులో కలెక్టరు కచేరీ భవనాలకు వెళ్ళే దారి పొడుగునా 'నవ్యాంధ్రరాష్ట్ర రాజధాని మద్రాసే' నంటూ ఇలాటి ప్రకటన వలకాలతో వాలంటీర్లను పలుచోట్ల నిలబెట్టారు.

కరెన్ తిరుగుబాటుదార్లకు జాతీయచైనా సేనల తోడ్పాటు

బ్రిటన్ మాజీ సైనికోద్యోగి నాయకత్వం వహిస్తున్న సూచన

రంగూన్, జనవరి 22 చైనా జాతీయసైనికులు కారెన్ తిరుగుబాటుదారులతో కలిసి, మాఫీ పద్దతుపన్నవోల్ప్రెమ్ గనులు ప్రభుత్వసైన్యాల స్వాధీనం కాకుండా వారిని ప్రతిఘటించడానికి సమాయత్తం అవుతున్నారు. బ్రిటిషువారికి తాబేలుకు ఈ వోల్ప్రెమ్ గనులు గడచిన 8 సంవత్సరాలుగా కారెన్ తిరుగుబాటుదారుల ఆక్రమణాధీనంలో వున్నాయి. బర్మా ప్రభుత్వ సైనికులు ఇప్పుడు ఈ గనులను స్వాధీనపరుచుకోవటం నిమిత్తం దండయాత్ర బయలుదేరి, మాఫీకి 20 మైళ్లు దూరంలోకి వచ్చారు. చైనా జాతీయ సైనికులు కారెన్ తిరుగుబాటుదారులతో సహకరిస్తున్నట్లు థాండాంగ్ వద్ద తమచేతికి చిక్కిన కొన్ని డాక్యుమెంటులవల్ల ఋజువైందని బర్మా యుద్ధకార్యాలయం ప్రకటించింది.

డేవిడ్ విలియన్ అనే మాజీ బ్రిటిష్ సైనికోద్యోగి కూడా కారెన్ తిరుగుబాటుదారులపక్షాన చేరి పని చేస్తున్నట్లు కూడా సైనికాధికారులు వెల్లడిచేశారు. బర్మా ఈశాన్య సరిహద్దున మొత్తం 4 వేల చైనా జాతీయ సైనికులు తిరుగుతున్నట్లు, వీరు ముఖ్యంగా కెంటంగ్ ప్రాంతంలో కేంద్రీకృతమై వున్నట్లు ప్రకటించబడింది. చైనా కమ్యూనిస్టు పార్టీ బర్మా కమ్యూనిస్టులకు ఆయుధాలు సప్లయి చేస్తున్నట్లు నిదర్శనమేమీ దొరకలేదనీ, కాని వీరికి వారు నైతికంగా ఎంత బత్తాసు యివ్వాలో అంతా యిస్తున్నారనీ, సైనికాధికారులు ప్రకటించారు.

నాటకకళా పరిషత్తు

ఢిల్లీకి 24-న రాజమన్నార్‌గారి ప్రయాణం

మద్రాసు, జనవరి 22 భారత ప్రభుత్వ సంగీతం, నాట్యం, నాటక కళాభివృద్ధి నిమిత్తం, స్థాపించిన ప్రత్యేక పరిషత్తు అధ్యక్షుడుగా మదరాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి రాజమన్నార్ గారు నియమితులైనారు. ఈ పరిషత్ ప్రారంభోత్సవ సభకు హాజరు కావటానికి రాజమన్నార్ గారు రేపు 27వ తేదీ ఢిల్లీకి వెళ్లి, జనవరి 30వ తేదీన తిరిగి మదరాసు రప్పారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 23 ఇవాళ స్థానిక మార్కెట్‌లో వండి బంగారం ధరలు నిలకడగా వున్నవి.

వండి(100 తు)	155-5-0
బంగారం (1 తు)	89-0-0
సావరిన్	60-12-0

నేతాజీ జన్మదినోత్సవ కారణంలో కలకత్తా మార్కెటు నేడు లేదు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌ల వివాహం

నెహ్రూ సుచేతా కృపలానీ తదితర ప్రముఖుల హాజరు

న్యూఢిల్లీ, జనవరి 22 ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్, శ్రీమతి దుర్గాబాయిగార్ల వివాహం నేటి పాయంత్రం 6 గంటకు దుర్గాబాయిగారి నివాస భవనంలో (30, పృథ్వీరాజ్ రోడ్డు) ప్రత్యేక వివాహాలచట్టం ప్రకారం అతి నిరాడంబరంగా జరిగిపోయింది. ఢిల్లీ డెప్యూటీ కమిషనరు పతీశచంద్ర గారు ఖద్దున వుండి వివాహం జరిపించారు.

భారత ప్రధాని పండిత నెహ్రూ, శ్రీమతి సుచేతా కృపలానీ, దుర్గాబాయి సోదరుడు జి నారాయణరావుగార్లు సాక్షి సంతకాలు చేశారు.

ఈ పెండ్లికి శ్రీయుతులు వి టి కృష్ణమూచారి, ఆచార్య కృపలానీ, దేవదాసుగాంధీ, యన్ ఆర్ పిళ్లై, ఆర్ కె నెహ్రూ (విదేశాంగ కార్యదర్శి), శ్రీమతులు విజయలక్ష్మి పండిట్, రాజకుమారీ అమృతకౌర్ మొదలైన వారు వచ్చారు.

ఈ వివాహ మహూర్తం ఎంతో రహస్యంగా వుంచినప్పటికి, ఎట్లా పసికట్టారో ఏమోకాని పత్రికా విలేఖర్లతోనూ, ఫోటోగ్రాఫర్లతోనూ వివాహమండపం నిండిపోయింది.

వధువు శ్రీమతి దుర్గాబాయి అతి నిరాడంబరమైన ఆటపట్టు అందు తెల్లని ఖద్దరుచీర కట్టుకొనీ, వరుడు శ్రీ చింతామణి దేశముఖ్ గోధుమరంగు ట్వీడ్ కోట్ పురీ సూటు వేసుకొనీ వివాహవేళలు అలంకరించారు.

ప్రధాని నెహ్రూ మహూర్త వేళకు కొంచెముందుగానే విచ్చేసిన దేశముఖ్, దుర్గాబాయిగార్లు రిజస్టరులో సంతకాలు చేయంగానే ప్రధాని నెహ్రూ సాక్షి సంతకంపెట్టారు. ఆయనకు తరువాత శ్రీమతి సుచేతా కృపలానీగారూ, దుర్గాబాయి సోదరుడు నారాయణరావుగారూకూడ సాక్షి సంతకాలు చేశారు.

సంతకాల తంతుపూర్తికాగానే దేశముఖ్ గారు లేచినిలుచుండి, వధువు నుద్దేశించి "చింతామణి దేశముఖ్ అనే పేరిటి నేను దుర్గాబాయి అనే పేరిటి నిన్ను సాధర్మపత్నిగా స్వీకరిస్తున్నాను" అంటూ వివాహ ప్రమాణ వాక్యాలు పలికారు. వెంటనే దుర్గాబాయిగారు లేచి, డగ్గుత్తికతో, "దుర్గాబాయి అనే నేను చింతామణి దేశముఖ్ అనే మిమ్మల్నను సాధర్మపతిగా స్వీకరిస్తున్నా" నంటూ ప్రతిప్రమాణం చేశారు.

అటుతరువాత, ఈ వివాహతంతు జరిపించిన డెప్యూటీ కమిషనరు పతీశచంద్రగారు, దేశముఖ్ దంపతులను భార్యాభర్తలుగా ప్రకటించారు.

పిదప వధూవరులకు పూలమాలలు వేశారు. ప్రధాని నెహ్రూ హార్దంగా కరచాలనం చేసి వారినిద్దరినీ ఆశీర్వదించారు. పెండ్లి వచ్చిన తిక్కిన పెద్దలు కూడా ఒక్కొక్కరే వెళ్లి అదే ప్రకారం చేశారు.

వివాహానంతరం చిన్నవిందు జరిగింది. వచ్చిన పెద్దలందరూ ఆ విందులో పాల్గొన్నారు.

బొంబాయిలో దేశ్‌ముఖ్ దంపతులు

బొంబాయి, జనవరి 28 యూనియన్ ఆర్థికమంత్రి సి డి దేశ్‌ముఖ్ గారు తమ నూతనవధువు శ్రీమతి దుర్గాబాయి గారితో సహా ఢిల్లీనుంచివిమానంలో ఇవాళ ఇక్కడికి వచ్చారు. ప్రభుత్వోద్యోగులూ, బంధువులూ, మిత్రులూ చాలామంది శాంతాక్రజ్ విమానాశ్రయంవద్ద నూతనదంపతులను అభినందించారు.

దేశ్‌ముఖ్ దంపతులు యిక్కడ రెండురోజులుండి, తిర్వాత ఆదివారం నాడు పూనానుబయల్దేరుతారు.

శ్రీమతి దుర్గాబాయిగారు ఐక్య మహిళాసంస్థ అధ్యర్యాన రేపిక్కడ జరుగనున్న ఒక మహిళా సభలో మాట్లాడతారు. ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయిగారినీ, తదితరి అనధికారులను కలుసుకొని, ఔనుప్రాంతాల్లో త్వరలో పెరుగుతున్న పరిశ్రమలనీ, వివాహకార్యాల నిర్వహణవిషయమై వారితో సంప్రతింపులు జరుపుతారు. (యు పి వి)

రాష్ట్రపతి రాజేంద్రబాబు దక్షిణాది పర్యటన

ఫిబ్రవరి 15, 16 తేదీల్లో విశాఖకు రాక

న్యూఢిల్లీ, జనవరి 22 రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాదుగారు వచ్చే నెలలో దక్షిణాది పర్యటన చేయనున్నారు.

మొట్టమొదట ఆయన ఫిబ



మద్రాసు ప్రభుత్వము

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

శుచ్‌కండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

జాలాపట్ అనకట్ట కట్టడము

పీస్ వర్కు కంట్రాక్టు

విశాఖపట్నం, అరకు - జయపూరా రోడ్డుమీద 102/3 మైలు, పోగూరు నుండి 8½ మైలులో నున్న జాలాపట్ అనకట్ట మేనరీ కట్టడము కట్టుటకు తగిన సంతకము చేసిన వారికే 1953 ఫిబ్రవరి 28-వ తేది మధ్యాహ్నము 3 గంటలవరకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారము జాలాపట్ అనకట్టకు మేనరీ కట్టడమునకు "టెండర్లు" అని వ్రాసి

కంపనలేమ

2. టెండరు పెట్టు, కాపలసిన పరిమాణముల షెడ్యూళ్ళు; దరఖాస్తు చేసి ఉచితముగా (1) దినవసంతికము చేసిన వారిచేతను, (2) సూపరింటెండింగ్ ఇంజనీరు, ట్రాక్ స్కీమర్ సైక్లక్ స్ట్రక్షన్ బాబా గార్డన్స్, వాల్తేరు (ఆర్ యస్)వారిచేతను ఉచితముగా పొందవచ్చును

3. డిపార్టుమెంటువారి పాలము లోను, నిర్ణయించిన లేదీనను పంపనట్టి టెండర్లు ఆలోచింపబడవు సూపరింటెండింగ్ ఇంజనీరు, శుచ్‌కండ్, వారు యే కారణములు తెలుపక పోయే ఒక టెండరును గాని, అన్ని టెండర్లను గాని నిరాకరించు హక్కున్నూ పైచెప్పిన ఒకరికి గాని ఎక్కువ కంట్రాక్టర్లకు యిచ్చుటకు గాని అధికారము కలిగియున్నారు

సూపరింటెండింగ్ ఇంజనీరు, శుచ్‌కండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, శుచ్‌కండ్ పోస్టు, పోరాఘట్ జిల్లా ఒరిస్సా

ఇంకి "DUDUMENGER"



ఆంధ్ర రాజధానిగా విజయవాడ

రైతుసంఘ కార్యకర్తల సూచన

పీలేరు, జనవరి 19 ఉగాదికి 11 జిల్లాల కి తాలూకాలతో ఆంధ్ర రాష్ట్రం యేర్పరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ విజయవాడ రాజధానిగా సూచిస్తూ, ఈనెల 18-వ తాయిల్పాడు తాలూకా పెరిలైలలో రైతుసంఘ కార్యకర్తలు శ్రీ పి. కె. నారాయణ రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

రాయలసీమ అభివృద్ధికి తిరుపతిలో విశ్వవిద్యాలయం, మదనపల్లిలో వైద్య కళాశాల, అనంతపురం ఇంజనీరింగు కళాశాలఅభివృద్ధి, రాయలసీమకు ప్రత్యేక వ్యవసాయకళాశాల, హైకోర్టు ఏర్పరిచి, ప్రాథమికవిద్యయందు ప్రాథాన్యతతో యువ్వాలనీయుడు తీర్మానించారు రాయలసీమలోని రాష్ట్ర వ్యతిరేకులనైతిరిని పేరు నిరసించారు

శ్రీ నల్లగొండ వెంకట్రామయ్య

ఆంధ్రదేశానికి కేంద్రంగా పుంటే నగరమే ఆంధ్రరాష్ట్రానికి రాజధానిగా పుండతగును ప్రధాని నెహ్రూ ప్రకటన దృష్ట్యా వాస్తవాలను పరిశీలించినా రాజధానికల మూర్గాలదృష్ట్యా మూచినా, ప్రస్తుత ఆర్థిక సౌలభ్యాలదృష్ట్యా మూచినా, ఆంధ్ర సంస్కృతి తో విశాఖాభివృద్ధికల అవకాశాలదృష్ట్యా మూచినా విజయవాడలో ఆంధ్ర రాజధాని శాశ్వతంగా యేర్పాటుచేయడం సమంజసంగా కనిపిస్తుంది

మనది ప్రజాస్వామిక దేశం మన పరిపాలన స్వతంత్రంగావుండి భారతీయ రాజ్య సంస్థానము కృషి జరిగినంతకాలం మద్రాసును భద్రులకోసలసీమ స్థిలా చెయ్యడానికి మన మెంతిమాత్రం బాధపడకూడదు ఆంధ్రరాష్ట్ర మునకు వెలుపలనున్న ఆంధ్రులు హక్కులను పాలించడం ఎవరితరంగాదని మనం ఘంటాపథంగా చెప్పగలం కాబట్టి ఆంధ్రోదయం లందుకు తక్షణ రాజధాని నిర్మాణమునకు తగినపట్టణం విజయవాడగా నిశ్చయించుకుని అందుకవలయు కృషి చేయుదురు గాకయని విజ్ఞప్తి చేస్తున్నాను

రాయలసీమ లోనే ఆంధ్రరాజధాని

[శ్రీ టి వెంకట నాయుడు]

ప్రస్తుతము ఆంధ్రరాజధాని సమస్య తీవ్రవాదోపవాదాలకు గురియౌతున్నది వివిధ ప్రాంతములనుండి, వివిధ ప్రముఖులు, వారి వారి ప్రాంతములో నే రాజధాని నిర్మాణవలయునని, సూరదృష్టి లేకుండా చేస్తున్న ప్రకటనలు, విజ్ఞప్తులు, చాల విచారమును కలిగిస్తున్నవి దీనిని బాగుగ కాలోచించి నిర్ణయము చేయవలసి యున్నది రాయలసీమవాసులు అన్నివిధాలా పర్కాతు జిల్లాల వారి కంటే సమర్థపడి యున్నారన్నది నిర్వివాదాంశము. అందువలన ప్రస్తుతము ఆలోచించవలసినది రాయలసీమను పర్కాతు జిల్లాలతో సమాన స్థాయికి తీసుకొని రావలసిన దేనా యన్నదే ఇది పాత్యమైనది త్వరలో చేయవలసి యున్నది ఇప్పుడు కాకపోయి నా ఇంకొకప్పుడైనా విశాలాంధ్రరాష్ట్రపు విశాలాంధ్ర రాజధాని గా హైదరాబాదు అన్నివిధాలా తగి యున్నదని అందఱు ఒప్పుకొంటున్న విషయము అందువలన ఇప్పటికి ఏ పట్టణమును రాజధాని చేసి నా తత్కాలత హైదరాబాదుకు మూర్చక తప్పదు విశాలాంధ్ర నిర్మాణము జరిగేలోగా రాయలసీమ, పర్కాతు జిల్లాలతో సమాన ప్రతిపత్తి పొందుకోవలసియున్నది లేకపోతే రాయలసీమాభివృద్ధి కుంటు పడక తప్పదు ఈ దృష్టితో చూచిన యెడల రాయలసీమలో నే ఒక అనుకూలమైన పట్టణమును వృద్ధి పరచి దాని యందు, రాజధానిని ఏర్పాటు చేసిన యెడల, దాని అర్థికాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి కొంత దోహదకారియగును

శ్రీ రామయ్యశ్రేష్టిగారి విజ్ఞాపన

సముద్రానికి అయిదుమైళ్లు దూరములోవున్న చీరాలపట్టణం ఇంకా పెరగడానికి అనేక అవకాశాలున్నవి కనుక, వాతావరణం చాలా ఆహ్లాదకరంగా వుంటుంది కనుక, విజయవాడకు చాలా సమీపంలో వున్నది కనుక, మూల వస్త్రవ్యాపారాలకు చీరాల ప్రముఖకేంద్రం కనుక చీరాలను సమ్యాంధ్రకు రాజధానిగా యేర్పాటు చేయించవలసినదిగా చీరాల మిఎస్ అస్ కాలేజి విద్యార్థుల పక్షం అధ్యక్షులు చీరాల మాజీ మున్సిఫ్ శ్రీ పూటుకూరి రామయ్యశ్రేష్టి గారు విజ్ఞప్తి చేస్తూ ఈనెల 7 వ తేదీన ఒక విజ్ఞాపనపత్రం పంపించారు చీరాలను రాజధానిగా యేర్పాటుచేయడం ఏ కారణంచేతనయినా వీలు కాకపోతే కనీసం కొన్ని ప్రభుత్వ కార్యాలయాలవయినా చీరాలలో నెలకొల్పాలంటూ శ్రీ శ్రేష్టిగారి విజ్ఞాపన పత్రంలో కొన్ని సూచనలు చేశారు

'తిరుపతి మన నవ్యాంధ్ర రాజధాని'

[జనాబ్ సయద్ ఇస్మాయిల్]

నవ్యాంధ్ర రాష్ట్రం ఎటూ యేర్పడి తీరుతుంది ఈ పరిస్థితులలో శ్రీ

ఉగాదినాటికి ఆంధ్రరాష్ట్ర స్థాపన

బహిరంగ సభల ద్వారా ఆందోళన

నందికొట్కూరు, జనవరి 19:— కడుమూరు, నుండ్లెం గ్రామాలలో ఈనెల 7, 8 తేదీలలో శ్రీ ఎ సుదర్శన వర్మగారి అధ్యక్షతన బహిరంగసభలు జరిగినవి శ్రీ మండ్లి సుబ్బారెడ్డిగారు రాష్ట్ర నిర్మాణావశ్యకతను గురించి ఉపన్యసించారు. ఉగాదికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచాలనీ రాజధాని ఆంధ్ర లోనే వుంచాలనీ రాయలసీమలో హైకోర్టు స్థాపించాలనీ తీర్మానాలు చేశారు

శ్రీ స్వామీ సత్యానంద సరస్వతి విజ్ఞప్తి

కాయచూను, జనవరి 21 హిందూ వివాహ విధానపు బిల్లులోని 18వ క్లాజు మత స్వాతంత్ర్యానికి భంగం కలుగకపోతుంది గాబట్టి దానికి వ్యతిరేకంగా ఆందోళన చేసి తీర్మానాల ప్రతులు తమకు, ఢిల్లీలోని న్యాయశాఖా కార్యదర్శికి పంపవలసిందని ప్రజలకు శ్రీ సత్యానంద సరస్వతిగారు ఒక ప్రకటన చేస్తున్నారు.

మద్రాసు పోలీసుల కోర్కెలు: శాసనసభ్యుల ప్రకటన

నెల్లూరు, జనవరి 19: తుర్రాసు నగర పోలీసు ప్రత్యేకుల సంఘాన్ని నిషేధించి కార్యకర్తలను అరెస్టుచేసి సంకుచిత తమ నిరసనను తెలియజేస్తూ అరెస్టయిన వారిని విడుదల చేయాలనీ, నిషేధం తొలగించి తిరిగి సంఘాన్ని స్థాపించాలనీ, పోలీసుల న్యాయపైన కోర్కెలను అమలుపరచాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ్యులు శ్రీయుతులు ఖండవల్లి కృష్ణారావు, జి వీ కొండయ్య, పి. కోదండరెడ్డి గార్లు ఒక సంయుక్త ప్రకటన చేశారు

ఆంధ్ర రాజధాని; హైకోర్టు

గుంటూర్లో పెట్టాలని న్యాయవాదుల అభ్యర్థన

న్యాయమూర్తి వాంచూకు విజ్ఞప్తి పరంపర

గుంటూరు, జనవరి 20: ప్రస్తుతం ఆంధ్రజిల్లాలలో పర్యటిస్తున్న న్యాయమూర్తి వాంచూగారు, యీ నెల ఇక్కడికి వచ్చిన సందర్భంలో గుంటూరు పట్టణ న్యాయవాదులు, గుంటూరు పురపాలక సంఘంవారు, గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘం తిరుపూ జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు ఆలపాటి వెంకట్రామయ్యగారు, బినుకొండ తాలూకా కాంగ్రెసుసంఘంవారు భారతీయవాణిజ్య మండలి గుంటూరు శాఖవారు యింకా అనేకసంస్థలు, అనేకమంది వ్యక్తులు ఆంధ్రరాష్ట్రానికు సంబంధించిన వివిధ సమస్యలపై తమకు తోచిన సూచనలను చేస్తు, విజ్ఞాపనలను సమర్పించారు.

పట్టణ న్యాయవాదుల సంఘంవారు ఆంధ్రరాజధాని, హైకోర్టు, ఆంధ్ర రాష్ట్రంలో నే యేర్పాటు చేసిన యెడల మూడవ స్థానం పత్యరాభివృద్ధికి చాలా దోహదం కాగలదని, ఆంధ్ర రాజధాని కొత్తస్థలంలో నిర్మించెదరో, లేక ప్రస్తుతంఉన్న పట్టణాలలో దేనిలో నైనా పెట్టి అపట్టణాన్ని అభివృద్ధిచేసి దరో తెలియదని, ఏదిఏమైనా, రాజధానిని, హైకోర్టును పెట్టుటకు గుంటూరుజిల్లా ముఖ్యంగా గుంటూరు పట్టణం చాలా అనువైన ప్రదేశమని తమ విజ్ఞాపనలో సూచించారు

హైకోర్టును యేర్పాటు చేయుటకు గుంటూరు అన్నివిధాలా అర్హమైనపట్టణమని, హైకోర్టు పెట్టదలచిన అనుకుటకు గుంటూరుకు వివిధంగా హక్కున్నదీ నిరూపించుటకు, 1950 సం॥ తెలూకు పాటిక్షన్సు విజ్ఞాపనలో ఉదహరించారు. 13 తెలుగుజిల్లాల సివిల్ అప్పీలు 1782 లోను, ఒక్క గుంటూరు జిల్లానుంచే 421 ఉన్నవనీ, క్రిమినల్ అప్పీళ్లు, రివిజన్లు యించుమించు యిదే నిష్పత్తిలో ఉన్నవని పేర్కొన్నారు అర్థశతాబ్దంగా, గుంటూరు జిల్లా కోర్టు ఉన్నదని, యిది కోర్టు తగినదానిని నిలయమని, ఆంధ్రదేశంలో మకతా యే జిల్లాలోను లేనన్ని కోర్టులు యీ జిల్లాలో ఉన్నవని, ఆంధ్ర దేశంలోనెల్లా పెద్దవైన ధనికులు కొన్ని గుంటూర్లో ఉన్నవని కాబట్టి హైకోర్టు పెట్టుటకు గుంటూరు చాలా అనువైన ప్రదేశమని సూచించారు రాష్ట్రానికి రాజధానిని పెట్టుటకు గూడా జిల్లాను బట్టి, పెంపరకమైన ఉనికిబట్టి, కాకపోతల పాకర్యాలుబట్టి, పర్యవాణిజ్యాలు, విశాలమైన భవనాలు ప్రభుత్వ శాఖలు, గుంటూరుజిల్లా, పట్టణము వివిధరూపాలలో చెల్లింపేడబ్బు, విద్యా, వైద్యసౌకర్యాలు, మున్సుపాలిటీ పట్టణము తిరిగి ఉన్నదని పేర్కొన్నారు.

రాజధాని హైకోర్టు ఆంధ్రదేశంలో నే ఉండాలని, ప్రత్యేక గవర్నరు ఉండాలని అర్థించారు

గుంటూరు పురపాలక సంఘ విజ్ఞాపన

గుంటూరు పురపాలక సంఘంవారు, న్యాయమూర్తి వాంచూకు సమర్పించిన విజ్ఞాపనలో గుంటూరు విజయవాడల మధ్యనున్న ప్రదేశం ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్మాణానికి చాలా వీలైన ప్రదేశమని సూచించారు భవనాల నిర్మాణానికి, చాలా మంచి ప్రదేశమని, భవననిర్మాణానికి కావలసిన వివిధరకాల మట్టి, కంకర ఈప్రాంతంలో దొరుకుతుందని, కృష్ణానది సమీపంలో నేఉండుటచేత, రాజధానికి నీటి సమృద్ధిగా దొరుకుతుందని, యిది తూ ప్రాంతంయొక్క మధ్యస్థల అని పేర్కొన్నారు ఈ ప్రాంతంలో రాష్ట్రపతి రాజధాని నిర్మాణం రాయలసీమ ప్రజలకు సమ్మతమవడం చెప్పకోడగ్గ మరొక విశేషమని అన్నారు

"ఆంధ్రరాష్ట్ర రాజధాని రాజధాని మద్రాసులోనే ఉండడం మంచిదని మా అభిప్రాయం రాష్ట్రకేంద్రంగానైనా రాజధానిని పెట్టుకొనుటకు, కావలసిన భవనములు ఆంధ్రదేశంలో యెక్కడా లేకపోవడమే యిందుకు కారణం కొంతకాలం 10 సం॥ముల వరకైనా, ఆంధ్రరాజధానిని మద్రాసులోనే వుండనట్లు కేంద్రప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయునట్లు శిఫారసు చేయాలి" అని విజ్ఞప్తిచేశారు రాష్ట్రకేంద్ర రాజధానిని మద్రాసులో పెట్టుకొనుట సౌకర్యంకానిపక్షంలో, కనీసం హైకోర్టునైనా మద్రాసులో వుంచి, రాజధానిని, గుంటూరు విజయవాడలలో పెట్టుట మంచిదని, ఈ తెలుగు ఆంధ్రజనులకి కేంద్రస్థానమంటున్నారని పేర్కొన్నారు

గుంటూరుజిల్లా కాంగ్రెసు తిరుపూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఆలపాటి వెంకట్రామయ్యగారు, న్యాయమూర్తి వాంచూకు సమర్పించిన విజ్ఞాపనలో, మద్రాసు నగరంలో నే, ఆంధ్రరాష్ట్ర రాష్ట్రానికి రాజధాని ఉండాలని నూచించారు భవనాల నిర్మాణానికి, చాలా మంచి ప్రదేశమని, భవననిర్మాణానికి కావలసిన వివిధరకాల మట్టి కంకర ఈప్రాంతంలో దొరుకుతుందని, కృష్ణానది సమీపంలో నేఉండుటచేత, రాజధానికి నీటి సమృద్ధిగా దొరుకుతుందని, యిది తూ ప్రాంతంయొక్క మధ్యస్థల అని పేర్కొన్నారు ఈ ప్రాంతంలో రాష్ట్రపతి రాజధాని నిర్మాణం రాయలసీమ ప్రజలకు సమ్మతమవడం చెప్పకోడగ్గ మరొక విశేషమని అన్నారు

"ఆంధ్రరాష్ట్ర రాష్ట్రానికి రాజధాని మద్రాసులోనే ఉండడం మంచిదని మా అభిప్రాయం రాష్ట్రకేంద్రంగానైనా రాజధానిని పెట్టుకొనుటకు, కావలసిన భవనములు ఆంధ్రదేశంలో యెక్కడా లేకపోవడమే యిందుకు కారణం కొంతకాలం 10 సం॥ముల వరకైనా, ఆంధ్రరాజధానిని మద్రాసులోనే వుండనట్లు కేంద్రప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయునట్లు శిఫారసు చేయాలి" అని విజ్ఞప్తిచేశారు రాష్ట్రకేంద్ర రాజధానిని మద్రాసులో పెట్టుకొనుట సౌకర్యంకానిపక్షంలో, కనీసం హైకోర్టునైనా మద్రాసులో వుంచి, రాజధానిని, గుంటూరు విజయవాడలలో పెట్టుట మంచిదని, ఈ తెలుగు ఆంధ్రజనులకి కేంద్రస్థానమంటున్నారని పేర్కొన్నారు

1904 సం॥ముల నుండి 1952 డిసెంబరు 19 వ తేదీవరకూ, మద్రాసు రాష్ట్రం అదాయవ్యయాలను పరిశీలించారు. అందరికి గా ఆంధ్రప్రాంతీయులకి జరిగిన అదాయం ఆంధ్రప్రాంతాలలో "హైకోర్టు" వున్నా లేకపోయినా ఆర్థికపట్టింపులేదని సూచించారు మద్రాసు నగరాన్ని చీఫ్ కమీషనర్ రాష్ట్రంగా చేయాలని అన్నారు ఆస్తి అప్పులపంపకం పుస్తకాలలో పూర్వం చేసి వున్న అంకెలమీద నిర్ణయించడం సమ్మతించగాదని, అనుభవశాలి యైన కేంద్రప్రభుత్వ ఉద్యోగిని, అవార్డు ఇవ్వగల అధికారంతో, నియమించినట్లయితే ఈ సమస్య సులభంగా పరిష్కారం కాగలదని సూచించారు బళ్లారి జిల్లాలోని తెలుగు తాలూకాలైన, ఆదోని, ఆలూరు, రాయదుర్గం, మిగతా మిగతా తాలూకాలనుగూడా—పరిహార్థు నిర్దాయకసంఘం యేర్పరచేంతవరకూ, కర్ణాటక రాష్ట్రనిర్మాణం జరిగేంతవరకూ, మూడవ ఆంధ్రరాష్ట్రంలో ఉంచాలని, తుంగభద్రప్రాజెక్టు భవితవ్యం, యీ సమస్యతో ముడుపడిఉన్నదని నివేదించారు రాయలసీమ అభివృద్ధి ఆవశ్యకత విషయం ప్రస్తావిస్తూ, శ్రీబాగ్ ఒడంబడికను అమలు జరపాలని, తుంగభద్ర ఎగువకాల్వను తక్షణం నిర్మించాలని సూచించారు

మద్రాసునగరాన్ని పరిపర ప్రాంతాలను కలిపి చీఫ్‌కమీషనర్ రాష్ట్రంగా నే నే విషయం, కేంద్రప్రభుత్వం నెమ్మదిమీద నిర్ణయించవచ్చునని అన్నారు

బిట్టుకొండ తాలూకా కాంగ్రెసు సంఘం

బిట్టుకొండ తాలూకాలో బియ్యం అమ్మకపుపన్ను తగ్గించవలసి నగరపాలక సంఘంవారు సమర్పించిన నివేదికలో, ఆంధ్రరాష్ట్రమునకు నూత్న రాజధాని నిర్మించబడేవరకూ, మద్రాసునగరంలో నే రాజధాని ఉండాలని, మద్రాసునగరాన్ని చీఫ్‌కమీషనర్ రాష్ట్రం చేయాలని సూచించారు ఇదిమంత్రాంతరాలైన కర్నూలు జిల్లా మార్కాపురం, కంభం తాలూకాలను, నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలను, గుంటూరు జిల్లాలోని ఒంగోలు, నర్సారావుపేట, పల్నాడు వినుకొండ తాలూకాలను కలిపి విశాలాంధ్ర జిల్లాను యేర్పాటు చేయాలన్నారు.

కొరత వాణిజ్యమండలి, గుంటూరు శాఖవారు కాంగ్రెసు సమర్పించిన విజ్ఞాపనలో, తెలుగు సంస్థానాధిపతి (1953 మార్చి 16 వ తేదీ నాటి) ఆంధ్ర రాష్ట్రమును ఏర్పాటు చేయించాలని, మద్రాసు నగరమును చీఫ్ కమీషనరు రాష్ట్రం చేయాలని అర్థించారు హైదరాబాదు సంస్థానం భాషా ప్రాంతాలుగా విభాగముయ్యేవరకూ ఆంధ్రరాజధాని మద్రాసులో నే ఉండాలని అలా కాక, ఆంధ్ర రాజధానిని ఆంధ్రదేశంలో నే ఏర్పాటుచేయాలని ఆంధ్రదేశం ప్రభుత్వం అభిప్రాయపైనట్టయితే కృష్ణానదికి దక్షిణంగాఉన్న ప్రాంతం రాజధానీ నిర్మాణానికి అన్నివిధాలా చాలా ఉపయుక్తమైన ప్రాంతమని సూచించారు

"1946 లగాయతూ మద్రాసుప్రభుత్వం 86 కోట్ల రూ॥ ఋణం చేసింది యిదిగాక 1952-53 అదనపు బడ్జెట్ నిధిలో 60 కోట్ల రూ॥ ఋణం, 75 కోట్ల రూ॥ ఋణపత్రం చేయబడినది ఇందులో, తెలుగుజిల్లాలలో ఖర్చుచేసినది 30 కోట్ల రూ॥ మాత్రమే దక్షిణాదివి, లోయర్ భవానీ, పెట్టూరు కాలువ, మూలంపుజా మున్నగు ప్రాజెక్టులకోసం పూర్తి చేయబడినవి తెలుగు జిల్లాలో తలపెట్టిన ప్రాజెక్టులు ఇంకా పనుకబడే ఉన్నవి ఈ ప్రాజెక్టులను పూర్తి చేయించడానికి, పారిశ్రామిక కళాశాలను నూత్న కాలాన్ని అభివృద్ధి చేయడానికి ఆంధ్రదేశం విడిపోగా శేషించే మద్రాసు రాష్ట్రం నుండి ప్రస్తుత థరలనుబట్టి తగినంత పరిహారం యిస్తేంపాలి" అని విజ్ఞాపనలో కోరారు

మద్రాసులో శాశ్వతంగా రాజధాని నిర్మించి, ఒక కర్నూలు, ప్రత్యేక హైకోర్టుతో, తక్షణం ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించాలని మద్రాసు రాష్ట్రంలో మా తమిళ రాష్ట్రాలలోనూ, ఉన్న తెలుగు ప్రాంతాల భవిష్యం నిర్ణయించడానికి పరిహారం నిర్ణయించి సంఘాన్ని నియమించాలి

మద్రాసునగరాన్ని పరిపరప్రాంతాలను కలిపి, చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా చేయాలని, అఖిల భారత భాషా రాష్ట్ర సమితి గుంటూరు శాఖవారు న్యా॥ వాంచూకు సమర్పించిన విజ్ఞాపనలో కోరారు

ఎస్ ఎల్ నరసింహం, వావిలాల గోపాలకృష్ణయ్య, కె ఆర్ చౌదరి గారలు పంథా క్రమంగా వాంచూకుసమర్పించిన విజ్ఞాపనలో విశ్వవిద్యాలయములైన 11 జిల్లాల 8 తెలుగు కాలు (బళ్లారి జిల్లాలోనివి) లో ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించాలని వివాదగ్రస్తమైన మిగతా ప్రాంతాల విషయం ప్రస్తుతం తెలుపిట్టరాదని ఏప్రాంతము పైనా ఆంధ్రలో చేర్చాలా వద్దా అన్న విషయములను, ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత, ప్రభుత్వము లే పరిష్కరించుటకు సమ్మతని సూచించారు బిట్టి నిర్వివాద ప్రాంతాలలో నే ఆంధ్రరాష్ట్రం ఏర్పడుటందనిప్పట్టేగా ప్రకటించడం అనంతర తమవిజ్ఞాపనలో మా చిరచిర మిగతా ప్రధానాంశాలు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గవర్నరు ఉండాలి రాజధాని ఆంధ్రరాష్ట్రంలో నే ఏర్పాటు చేయాలి గుంటూరు, విజయవాడల మధ్యనున్న ప్రదేశం రాజధాని నిర్మాణానికి చాలా అనువైనది కాయలసీమ వారు హైకోర్టు తిరుపతి కాకా బళ్ళారి జిల్లాలో పెటాలి

1904 సం॥ముల నుండి 1952 డిసెంబరు 19 వ తేదీవరకూ, మద్రాసు రాష్ట్రం ఆదాయవ్యయాలను పరిశీలించారు. అందరికి గా ఆంధ్రప్రాంతీయులకి జరిగిన ఆదాయం ఆంధ్రప్రాంతాలలో ఖర్చు చేసిన ఖర్చు తెలియజేశారు. కాస్త్రంలో ఏ ప్రాంతంలో ఎక్కువ ఖర్చు చేయబడింది, ఆప్రాంతంనుండి పరిహారం జరగాలి నిష్పత్తిని బట్టి మిగతా ప్రాంతాలవారికి యిచ్చి నా లేదా అప్పులభారాలూగూడా యిలాగే నిర్ణయించాలి

ఆంధ్రరాష్ట్రపు రాజధానిని నిర్మించుకొనుటకు మూత్న రాష్ట్రం ఇబ్బందిని పడకుండా పాటుకు కేంద్రప్రభుత్వం 40 కోట్ల రూ॥ లు యిస్తానన్నారు

ఉద్యోగుల విషయంలో, ఆంధ్ర రాష్ట్రం తిన అదనపు లక్షబట్టి, ఎన్ని ఉద్యోగుల సంఖ్యను, ఉద్యోగుల జీతాలను నిర్ణయించుకోగల హక్కు రాష్ట్రానికి తమవిషయంలో ఎక్కడా తీర్మానం కల్పించుకొనలేదు.

ఆంధ్రరాష్ట్రం యేర్పాటుకాగానే ప్రస్తుతం మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న విద్యా సంస్థలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలి రాయలసీమ విద్యా బోధకాభివృద్ధికి, తిరుపతి ప్రధానాంశంగా ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని యేర్పాటు చేయాలి మద్రాసు నగరంలో విద్యాసంస్థలలోనూ, ఈ విధ సంస్థలలో ఆంధ్రులకు తగు ప్రత్యేక పాయాలు యేర్పాటు చేయాలి.

ఆంధ్రరాష్ట్రం వస్తేనే రాయలసీమ అభివృద్ధి

శాసన సభ్యుని ఉద్బోధ

రాజంపేట, జనవరి 19 ఇటీవల చిట్టేలి ఫిర్కాలో పర్యటిస్తూ వెంకట్రామాపల్లెలో శ్రీ రామకృష్ణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శాసన సభ్యులు శ్రీ పి నరశింహారెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం వల్ల నే రాయలసీమ అభివృద్ధికి కాగలదని అన్నారు. మద్రాసు ప్రభుత్వ బడ్జెటును విమర్శిస్తూ క్రొత్త పన్నులు వేయక నే బడ్జెటు పరిచేసుకోవచ్చనీ, మద్యపాన నిషేధ చట్టం రద్దు చేయాలనీ అన్నారు

చీరాలలో బియ్యం చౌకడిపోల మూసివేత

చీరాల, జనవరి 17: గత ఆదివారం నుండి చీరాల మ్యునిసిపాల్టీలోయున్న బియ్యం చౌకడిపోలు గవర్నమెంటు ఉత్తర్వులు సమసరించి మూసివేయబడెను

బియ్యంధరల తగ్గుదల

కొత్తపంటలొచ్చుటవలన బియ్యం అమ్మకపుపన్ను వచ్చినది కనుక బియ్యం నూనిక రూపాయి చొప్పున మార్కెటులో రాసులబోసుకొనుట అమ్ముచున్నారు. దిగిదిగా లభించుచున్నవి పాత పనుపుబియ్యం మూడు గత ఆరోజులలో రు 1-12-0 అమ్మగలవి యిప్పుడు రు 1-8-0 లకు అమ్ముచున్నారు

మార్కాపురం తాలూకా కరువు ప్రాంతం

కర్నూలు, జనవరి 20: పర్చాలు లేక మార్కాపురం తాలూకాలో పంటలు పోయాయనీ, 35 గ్రామాల్లో సుమారు 10 వేల ఎకరాలు మాగాణిపంట పోయిందనీ కూలీలకు పనులు లేవనీ, కరువు పరిస్థితులు యేర్పడ్డాయనీ, ప్రభుత్వం వారు తక్షణమే పరిహారం చేయాలని కోరుతూ జిల్లా వ్యవహారాల విచారణ కమిటీ కార్యదర్శి శ్రీ సుధర్శన వెంకటరెడ్డిగారు ఒక ప్రకటన చేస్తున్నారు

కడపజిల్లాలో క్షామనివారణ పనులు

క్షామబాధితుల సహాయార్థమై కడప జిల్లా, కాయచోటి తాలూకా గాలివీడు, చిన్నముండం ఫిర్కాలలో ప్రభుత్వం కాంటర్ ప్రాంచింగ్ పనులు మంజూరు చేసింది. కడపజిల్లా అటవీ శాఖాధికారి యామజూరాన్ని ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

కొత్తగూడెం గనుల్లో పనివారి కొట్లాట

అయిదుగురికి గాయాలు

కొత్తగూడెం, జనవరి 21: ఇవాళ ఉదయం బిల్లీసుంటలో ఆంధ్ర కార్మికులకూ, స్థానిక కార్మికులకూ జరిగిన కొట్లాట ఫలితంగా కనుకు గాయపడ్డారు అందులో ఒకనికి బలమైన గాయాలు తగిలాయి భారీబర్గుతోట్ల పంపిణీ విషయంగా ఈ తగాదా పుట్టినట్లు తెలుస్తున్నది అమలుజరుగనికి కోటాయించిన మొత్తం 19 కోట్లలోనూ 18 కోట్లు తమకు కావాలని పైచెయ్యిగా ఉన్న ఆంధ్ర కార్మికులు కోరారట స్థానిక కార్మికులు అందుకు సమ్మతించలేదట ఈ విధంగా మాటలు మిగిలాయి చివరకు ఆ మాటలే మారిపోయి, కొట్లాటకు దిగింది ఈ సంగతి తెలిసిన వెంటనే పోలీసులు రంగస్థలంలో జోక్యం పరిస్థితిని అదుపులోకి తెచ్చారు గాయపడినవారిని కొత్తగూడెం ఆసుపత్రిలో చేర్చారు (స్వ వి)

మంత్రి కృష్ణరావు శ్రీ భగవంతం గారలు

విజయవాడ, జనవరి 20: మద్రాసు విద్యాశాఖ మంత్రి శ్రీ మల్లవరపు కృష్ణారావుగారు, ఉన్మాదియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ మూతి భగవంతంగారు యీ నుదయం న్యా॥ వాంచూగారిని దర్శించారు స్వ వి

తెలుగు ప్రాంతాలన్నింటినీ ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలి

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిలు తీర్మానాల వివరాలు

రాజమండ్రి, జనవరి 16: మద్రాసు నగరంమీద చారిత్రికంగా తమిళుల కంటే ఆంధ్రులకే యెక్కువ హక్కు యున్నప్పటికీ, ఆ పట్టణంలోని ప్రజల ఆర్థికాభివృద్ధిదృష్ట్యా ఆనగరమును ప్రత్యేక రాష్ట్రం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ న్యాయమూర్తి వాంఘూ ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు విజ్ఞాపనపత్రం సమర్పించాలని స్థానిక పురపాలకసంఘంవారు కౌన్సిలర్ ఎ వి నాగేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై యీ నెల తీర్మానించారు న్యాయాంధ్రలా జధాని మద్రాసులోనే యేర్పాటు చేయాలని కోరడానికి మూడా యీ సమావేశంలో తీర్మానించారు

న్యాయమూర్తి వాంఘూ రాజమండ్రికి వచ్చినప్పుడు ఆయనకు పురపాలక సంఘంవారు సమర్పించవలసిన విజ్ఞాపనపత్రరూపం నిర్ణయించడానికి యీ సమావేశం ఏర్పాటుచేయబడింది (ఈ సమావేశంలో చేయబడిన తీర్మానాలు అంతిమంతవరకు ఇవ్వబడినవి ప్రచురించాము, ఈ సమావేశానికి మొత్తం 81 మంది కౌన్సిలర్లు హాజరయినారు ఆ తీర్మానాలలో ఇంకా యీ క్రింది విషయాలు కూడా వున్నవి

ఇప్పటి మద్రాసు రాష్ట్రంలోని శ్రీకాకుళం, విశాఖ॥ గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు

గర్భనిరోధము. తేలికగా, క్షేమకరంగా, విరపాయంగా, తప్పక పొందగలరు. పురుషులకు రు 4/-, స్త్రీలకు రు 8/-
Gopalrams, Vepery, Madras.

వేలము అమ్మకము

రాజమండ్రి (గోదావరి) జిల్లా ఉప్పిడ్డి యనే యేరియా యందలి సుమారు 39 కట్టడములు, యంత్రములు, పైపులు, బ్లోర్డు వగైరాలు 29-1-1953 గురువారం ఉదయం 11 గంటలకు, శ్రీ యల్ హెచ్ & డి ఆఫీసర్లు, బ్లాక్ నెం. IV బోర్డు నెంబరు కార్డు. మద్రాసువారి క్షేత్రపు పేరకు బహిరంగ వేలములో విక్రయింపబడును కాబట్టి, ఇతర వివరములకు R S Craven Son & Co., Gandhi Villa. Nasik Road (Nasik Dist)

ప్రకటన

గుంటూరు బ్రాంచిపేట కాపురస్తుడు కడియాల వరుకురామయ్యగారి దత్తు కుమారుడు వెంకటసుబ్బారావుగారు (ప్రస్తుతం గురజాలలో ఇన్స్పెక్టరు) నా భర్త అయి వున్నాడు. నా భర్త దుర్వ్యసనములకు అలవాటుపడిన మీదట నాకు ఆయనకు కలిగిన మనస్పర్థలవల్ల పన్నెండు నా విడ్డము కొట్టి వెళ్లగొట్టినందున, నేను నాకు నా భర్తకు మనోకర్తి వగయిరా వ్యవహారములకు ప్రమత్నించుచున్న నెగ్రహ్ తెలిసికొని, పన్నుప్రాంతము దుర్వర్తనములు ఉ ణము లు పుట్టించి అస్తివంతటిని, కాబట్టి వరాదీనములు చేయ ప్రయత్నించుచున్నటుల నాకు తెలిసినది. అట్లు జరిపిచే పక్షాల అవిధిల్లనేరవు పన్నులను బ్రారంభించనేరవు అని తండ్రి తెలిసికొనునది. కడియాల రామతి, గుంటూరు. 21-1-53.

ప్రకటన

మా ఫరం తాలూకు 400 to 500 వరకు గల టూ టెలింగ్ రోడ్లు బుక్కు 1-1-53-న తారీఖున రైలులో పోయినది. సదరు బుక్కులో 409 to 500 వరకుగల రశీదులు బ్లాంకుగా వున్నవి. గనుక రశీదులపైన ఎవరైనా డబ్బు పట్టినయెడల వెంటనే తెలియపరచగలవని యిందు ద్వారా తెలియపరచబడినది. సదరు బుక్కు దొరికినవారు దొరికినయెడల ఎక్కడ చిరునామాకు పంపగోరెదము.
జడ్డపల్లి కుటుంబరావు & కం., ఫ్లాన్ మర్చెంటు, విజయవాడ.

నోటీసు

కృష్ణా గోదావరి జిల్లా బోర్డు పాఠశాలలో క్రాఫ్టు (అగ్రికల్చరు అండ్ [illegible]) పేర్పుటకొరకు పదవుల నిమిత్తము 2-2-1953 [illegible] జిల్లా బోర్డు కార్యాలయములు పనిచేయు సమయములలోపు తమ ముగ్గురూ పనికి హాజరైన పక్షంలో, అలాగు హాజరైన లేదనుంచి వీరిని పనిలోకి చేర్చుకోవాలి. పనిలేని కారణానికి ఒక్కొక్కరికీ పక్షపరిహారంగా ఒక నెల వేతనం చెల్లించాలి.
రిపబ్లిక్ దినోత్సవానికి శెలవు
రిపబ్లిక్ దినపు మూడవ వార్షిక ఉత్సవ సందర్భంలో 1953 జనవరి 26 వ తేదీ పబ్లిక్ శెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించింది. యజమానులందరూ కూడా తమ తమ పిల్లలకు, స్కూల్ ఫీలకు, ప్లాన్ టేబుళ్లకు వేతనాలతో శెలవుదినంగా 26 వ తేదీని ప్రకటించి ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. ఇంకా అలా ప్రకటించనివారు తమ కార్మికులకోసం రిపబ్లిక్ వేడుకోత్సవంలో పాల్గొనేందుకు వీలుగా వేతనాలతో శెలవుదినంగా ఈ జనవరి 26 వ తేదీని ప్రకటిస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

తిరువాన్కూర్ కొచ్చినులో కార్మికగృహ వసతి నిర్మాణం

సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటన

ఎర్నాకులం, జనవరి 20:
పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం నిమిత్తం తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రభుత్వం కేంద్రానికి కొన్ని పథకాలు తయారుచేసి పంపించిందనీ, స్థానిక ప్రభుత్వాధికారులతో ఈ పథకాలనుగూర్చి చర్చించడానికిన్నీ, భారత ప్రభుత్వం ఈ పథకాల నిర్వహణలో ఏమాత్రం సహాయం చేయవలసివుంటుందో నిర్ధారించడానికిన్నీ తాను యిక్కడికి వచ్చినట్లు, భారత ప్రభుత్వ గృహనిర్మాణశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ గారు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. కార్మిక గృహ వసతి నిర్మాణం నిమిత్తం ఇటీవల భారత ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేసివుంది. దీనిలో అతితక్కువ పర్యటన జరిపి ఈ పథకంపట్ల ఆయా రాష్ట్రప్రభుత్వాలకు ఆసక్తి కల్గించడానికి తాను పూనుకొన్నానని, తన ఈ పర్యటన యింకనుమించు పూర్తి కాకపోవచ్చునని ఆయన తెలియజేశారు.

అగ్ని ప్రమాదాలు

మార్కాపురం, జనవరి 20
ఇక్కడకు సమీపంలోనున్న మున్నివారిపల్లెలో 15 వ తేదీ రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. పేదలయిండ్లు కొన్ని కాలిపోయాయి.
చాట్లమడి గ్రామంలో 16 వ తేదీన అగ్ని ప్రమాదం జరిగింది. 11 మంది బీదలగృహాలు నాశనమయ్యాయి.

బాలుని మరణం

మొన్న మధ్యాహ్నం నీళ్లకోసం కడపతీసుకుని వెళ్లవుకున్నట్లు 14 పంట్ల బాలుడు మూర్ఛవచ్చి అరగంటలో పడిపోయాడు తిరువాతి అతను చనిపోయినట్లు తెలుస్తున్నది. స్వ. వి

ఆంధ్ర ఆస్థాన కవికి విద్యార్థుల సత్కారం

కృష్ణమూర్తిశాస్త్రిగారి ప్రతిభ: పలువురు ప్రముఖుల ప్రశంస

మదరాసు, జనవరి 22. గవర్నమెంటు ఆర్టు కళాశాల ఆంధ్ర పూర్వవిద్యార్థిసంఘంవారు గత శనివారం సాయంత్రం ప్రభుత్వ ఆస్థాన ఆంధ్రకవులు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారికి స్వాగతపత్రము సమర్పించి సాటుపదహారు శాలువ బహూకరించి సత్కరించారు.
సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు అధ్యక్షత వహించారు. శ్రీ సూరి సుబ్బారావు కృష్ణమూర్తిగారు స్వాగతమిచ్చిన తరువాతి అధ్యక్షులు శాస్త్రులు గారి ప్రతిభను ప్రశంసించారు శ్రీ గిడుగు సీతాపతిగారు శాస్త్రులుగారు రామమూర్తి పంతులుగారికి అత్యంతస్నేహితులనీ విద్యార్థులు కళాధ్యక్షమహాకావ్య నిర్మాతలైన శాస్త్రులు గారిని గౌరవించుట చాలసంతోషముగనున్నదని అన్నారు.
దైవంధన వ్యవహారాల్లో వ్యావహారిక భాషవాడుటలో తప్పుకేదనీ, అయితే కావ్యభాషమాత్రం నియమబద్ధముగవుండాలనికూడా శ్రీ సీతాపతిగారు చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ హ్యామిలికాధిపతి కూడ శాస్త్రులు గారి శ్రీ ప్రతిభ్యలనుగురించి ప్రసంగించారు.
"పరిణయం" అనే చారిత్రక నాటకము, భరతనాట్యమూ జరిగినతరువాత విద్యార్థి ఉపాధ్యాయుడు శ్రీ వి. భీమయ్యగారి వందనములతో కార్యక్రమం ముగిసింది.

కార్మిక తగాదా తీర్పు

10 మంది కార్మికుల తొలగింపు గురించి మద్రాసులో వ పెంపర్స్ మద్రాస్ రెస్టారెంటు కార్మికులకూ యజమానులకు వచ్చిన తగాదా పై మద్రాసు పారిశ్రామిక ట్రిబ్యునల్ విచారించి కంటీర్పు చెప్పింది:
ఈ 10 మంది కార్మికులను తొలగించడం అక్రమం. కాగా, వీరిలో 7 గురు తమ విధానాలను తమకు తామే పరిష్కరించుకున్నందువల్ల, వీరికి పరిహారం చెల్లించవలసిన అవసరంలేదు. ఇక మిగతా ముగ్గురినీ పనిలోకి చేర్చుకోవాలి. ఈ తీర్పు ప్రకటించబడ్డ నెల రోజుల్లోపున తమ ముగ్గురూ పనికి హాజరైన పక్షంలో, అలాగు హాజరైన లేదనుంచి వీరిని పనిలోకి చేర్చుకోవాలి. పనిలేని కాలానికి ఒక్కొక్కరికీ పక్షపరిహారంగా ఒక నెల వేతనం చెల్లించాలి.

రిపబ్లిక్ దినోత్సవానికి శెలవు

రిపబ్లిక్ దినపు మూడవ వార్షిక ఉత్సవ సందర్భంలో 1953 జనవరి 26 వ తేదీ పబ్లిక్ శెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించింది. యజమానులందరూకూడా తమ తమ పిల్లలకు, స్కూల్ ఫీలకు, ప్లాన్ టేబుళ్లకు వేతనాలతో శెలవుదినంగా 26 వ తేదీని ప్రకటించి ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. ఇంకా అలా ప్రకటించనివారు తమ కార్మికులకోసం రిపబ్లిక్ వేడుకోత్సవంలో పాల్గొనేందుకు వీలుగా వేతనాలతో శెలవుదినంగా ఈ జనవరి 26 వ తేదీని ప్రకటిస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

నాటకం సినిమాలు పరస్పరాశ్రయాలు

శ్రీ పృథ్వీరాజ్ కపూర్ అభిభాషణ

(స్వకీయ విలేఖరి)
విజయవాడ, జనవరి 21. "ప్రజల నిత్యజీవితంలో పన్నిహితత్వం కలిగించుకోటానికి కళాకళత్తులకు నాటకరంగస్థలమే ఉపయోగపడుతుంది నాటకరంగస్థలానికి పూర్తిగా వ్యక్తి చెదిరే చిట్టచివరకు సినీసారంగమే పట్టపడే ప్రమాదం వాటిల్లుతుంది అందువల్ల, రంగస్థలం, ఫిల్ము పరిశ్రమ ఒకదానికొకటి పైరుధ్యంకావనీ, చేతోతువాదాదుగా పెంపొందాలనీ గుర్తించాలి" అని ప్రముఖనటులు, స్టేటు కాన్సిలు సభ్యులు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ఈ రోజున ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.
శ్రీ పృథ్వీరాజ్ కపూర్ తమ బృందంలో ఇక్కడ అయిదుగురు కాలు ఈ దేశమంతా ప్రదర్శించబోటానికి వచ్చారు. ఈరాత్రి సమావేశంలో వారు విజయవాడలోని పత్రికా ప్రతినిధులు, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ మన్నవ రాజగోపాలకృష్ణయ్య, "ప్రతిభ" సంపాదకులు చలసాని రామారావు, "విజయవాణి" సంపాదకులు శ్రీ తుర్లపాటి శ్రీరామమూర్తి "ముత్యాలు" సంపాదకులు బండి బుచ్చయ్య, "ప్రతిభ" సహాయసంపాదకులు తుర్లపాటి వెంకటకుటుంబరావు "మజ్దూర్" సంపాదకులు శంకర కృష్ణమూర్తి ప్రభృతులు హాజరయినారు. సమయానికి ఫిల్మ్స్ వారి కుడిమీద పత్రికా ప్రతినిధులకు విందు చేశారు.
శ్రీ పృథ్వీరాజ్ కపూర్ రంగస్థలాన్నిగురించి ముచ్చటిస్తూ నాటకాలు సజీవమైనవనీ, మనం తిరిగి సంపన్నమైనవనీ, ప్రేక్షకులమీద ఎంతో ప్రభావాన్ని కలిగిస్తుందనీ, నాటకాలు పాదిందగల విజయాన్ని ఫిల్ముల పాదిందలేవన్నారు సినీరంగానికి వృద్ధికి నాటకరంగస్థలమే ప్రోత్సాహం విద్యాలనీ, రంగస్థలం తిప్పివంటిదనీ, తిప్పిపాలుఇవ్వటం మానివేస్తే, విడ్డగలేమి అవుతుందో, అదేవిధంగా రంగస్థలం పూర్తిగా దెబ్బతింటే సినీరంగం కుంటుపడటం తిథ్యమని చెప్పారు.
శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ఇక్కడ ఉన్న కాలంలో ఈ నెల 25 వ తేదీన సదరన్ రైల్వే కమ్మర్షియల్ సమస్థాన ప్రత్యేక సమావేశంలోనూ, 25, 26 తేదీలలో జరుగనున్న ఆంధ్ర ఫిల్మ్ వాణిజ్య మహాసభలలోనూ పాల్గొంటారు.

ఫిల్ము పరిశ్రమ: విజయవాడలో సభ

విజయవాడ, జనవరి 23: తెలుగు ఫిల్ము పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై యిక్కడ యీనెల 25, 26 తేదీలలో ఒక సభ జరుగుతుంది. సుప్రసిద్ధ నటులు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ప్రారంభిస్తారు. (పి. టి. ఐ)

'కళావంతులు'లు కాదు 'ఆదితెలగ'

ఆంధ్ర రాష్ట్ర కళావంతుల సంస్కరణ మహాసభ తెనాలిలో జరిగినపుడు 'కళావంతులు'కు బదులు 'ఆదితెలగ' అని పేరు మార్చటానికి తీర్మానించటం జరిగిందనీ, వివిధ జిల్లాలవారి అభిప్రాయాన్ని సేకరించటానికీ, "కళవదాసి" చట్టం నివారణకు ప్రభుత్వాన్ని అభ్యర్థించటానికీ, తదితర సంఘ విషయాలు పరిశీలనకూ బెజవాడ పట్టణ కళావంతుల సంస్కరణ సంఘం, ఆంధ్ర రాష్ట్ర కళావంతుల సంస్కరణ మహాసభలు బెజవాడలో జరపటానికి నిర్ణయించామనీ బెజవాడ పట్టణ కళావంతుల సంస్కరణ సంఘ అధ్యక్షులు కందికట్టు ఆదినారాయణగారు తెలియజేస్తున్నారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ సంఘకార్యవర్గ సమావేశం

గుడివాడ, జనవరి 19: క్రైస్తవులకు పార్లమెంటులోను రాష్ట్రశాసన సభలలోనూ ప్రత్యేకంగా సీట్లు యివ్వాలనీ, వెనుకబడ్డ జాతుల సంఘంలో ఒక క్రైస్తవ సభ్యుని గూడా తీసుకోవాలనీ, ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆంధ్రరాష్ట్ర క్రైస్తవసంఘ కార్యవర్గంవారు యీ 18 వ తేదీ ఇమాన్యుయల్ గారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు శ్రీ పాటి శ్రీరాములు గారి మృతికి సంతాపం ప్రకటిస్తూ మద్రాసు చీఫ్ కమిషనరు రాష్ట్రంగా చేయాలని కోరుతూ మరో తీర్మానం చేశారు. (స్వ. వి)

సాహిత్య గోష్ఠి

కీర్తాంతం, జనవరి 18 కాకర పల్లిలోని లలితకళాసమితి కార్యాలయంలో సంక్రాంతిపండు సాహిత్య గోష్ఠి జరిగింది శ్రీ ఉ. శ్రీ గారు గోష్ఠిని ప్రారంభిస్తూ గిడుగు, గురజాడ మున్నగువారు సాహిత్యాన్ని ప్రజలకు అందుబాటులో వుంచేటట్టు చేశారనీ అన్నారు శ్రీ శంకరప్రసాదు గారు పుప్పాడి (భండికొత్త సంపుటి)నుంచి కొన్నిభాగములు చదివి వినిపించారు కార్యదర్శి పండితులతో గోష్ఠి ముగిసింది.

రాష్ట్రరైతుది నోత్సవ సభలు

వ్యవసాయ శాఖామంత్రిగారిచే పంటల పోటీ బహుమానాల ప్రదానం

అనకాపల్లి జనవరి 21: నిన్న అనకాపల్లి గవర్నమెంటు వ్యవసాయ కేంద్రంలో జరిగిన రైతుదినోత్సవ పంటల పోటీ సభలకు మద్రాసు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఆర్. నాగన్నగౌడ్ గారు వచ్చారు
పంటలపోటీ ప్రదర్శనాలు పరిశీలించారు పర్ టి. యస్. కంట్రామన్ గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. అన్నిప్రాంతాల నుంచి రైతులు పుష్కలంగా సభకు హాజరైరి.
శ్రీ వ్యవసాయశాఖా మంత్రిగారు తక్కువ భూమిలో యెక్కువ పంటలు పండించాలని పంటలభివృద్ధికి యిట్టి పంటల పోటీ విధానము యెక్కువ ప్రోత్సాహమివ్వగలదని సుడివిరి. చెరుకు వగైరా పంటపోటీలలో యెక్కువ పండించిన రైతులకు బంగారం మెడల్సులు బహుమతులిచ్చిరి.
అధ్యక్షోపన్యాసంలో కళానికి పిండిగింజలు పండించేవారు తక్కువ పుట్టించేవారు రైతులేనని రైతులు పంటలు పండించకపోతే ధనవంతుల కార్లు రైళ్లు విమానాలు నడవవుఅనీ, వాణిజ్యం జరగదని రైతులు కాయకష్టముతో పండించే పంటలే దేశానికి మూలాధారమని రైతులు కాస్త ఉపకారాలు చేసి యెక్కువ పంటలుపండించాలన్నారు.

వ్యవసాయమంత్రిగారి వద్దకు రైతుల రాయబారం

నిన్న వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఆర్. నాగన్నగౌడ్ గారి వద్దకు అనకాపల్లి నియోజకవర్గం మద్రాసు శాసనసభ్యులు శ్రీ కె. గోవిందరావుగారి నాయకత్వాన రైతుసంఘం రైతులు చెరుకు ధర పెంచవలసిందని కోరుతూ రాయబారము జరిపారు. ఇటీవల ప్రభుత్వం చెరుకుధర తగ్గించివేసినందున గిట్టుబాటు లేదని యీచెరకు చెరుకు పంట రైతులందరు కేంద్ర ప్రభుత్వంవారికి అందోళన పంపుకున్నారు. వ్యాయం జరగలేదని తెలుపగా మంత్రిగారు జవాబిస్తూ చెరుకు టన్ను 13 యిచ్చేదాకు తగ్గింపు ధరపై 8 రూపాయలు గాని లేక కనులు గాని పెంచించేటట్టుగా వున్నదని తెలిపిరి.

బెస్తరపల్లిలో సంక్రాంతి ఆటలపోటీలు

బెస్తరపల్లి, జనవరి 16: సంక్రాంతి పాడు గ్రామ యువజనసంఘం ఆధ్వర్యాన యువకుల ఆటలపోటీలు జరిగినవి. పాయంత్రం తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పి. ఎస్. శర్మగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీ శర్మగారు యువజనసంఘాల నిర్మాణాపాత్రతను గురించి ప్రసంగించారు. అనంతరం యువజనసంఘ కార్యవర్గ ఎన్నిక జరిగినది. శ్రీ బి. కె. లింగన్న ప్రధానకార్యదర్శి, బి. రామప్ప కోశాధికారి, పిదపనిర్వహణ ప్రాంతాలతో ఈ గ్రామానికి ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని తీర్మానించారు.

ముచ్చేలి రంగనాయకులు

శ్రేష్ఠిగారి అకాల మృతి

కాళహస్తి, జనవరి 16: కాళహస్తి తాలూకా పాలాజాయము పేట వాస్తవ్యులు వైశ్య ప్రముఖులు, సంఘ సేవకులు, విద్యాభిమానియయిన శ్రీ యుత ముచ్చేలి రంగనాయకులు శ్రేష్ఠి గారు గతనెల 26 వ, శనివారం అమెరికన్ లూథరన్ మిషన్ ఆస్పత్రిలో క్యాన్సరుతో చనిపోయారు. వీరికి యిరువురు పుత్రులు, ఒక కుమార్తె, భార్య మనుమలు, మనుమరాండ్రు, బంధు మిత్రులున్నారు.
వీరు స్థానిక గ్రంథాలయమునకు స్థాపించిరి. గ్రంథాలయమునకు ఆయన జీవిత సభ్యులు.

షష్టిపూర్తి మహోత్సవము

పాలకొల్లు, జనవరి 18. ఈ గ్రామములో ఆగమ పండితులును, ఆయుర్వేదభిషగ్రత్నము, విశారదులు అయిన శ్రీ దండిభొట్ల కామేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవము ఈ నెల 18 తేదీన పారియంత అతి వైభవముగా జరిగింది. ఈ వుత్సవములో అనేకమంది పెద్దలు పండితులు పాల్గొనిరి. పండితులకు శాలువలు వగైరాలతో శాస్త్రిగారు సత్కరించిరి. పండితి పామరులు చాలా మందికి భోజన పదుపాయములు కలుగచేయబడినవి. ఇదివరలో మా గ్రామములో యెవరున్ను షష్టిపూర్తి మహోత్సవము జరిగించుకొనలేదు. శాస్త్రిగారు బీదలకు వుచిత వైద్యమూకూడా చేయుచున్నారని శ్రీ గోగుల పర్వతరాయణ మూర్తిగారు ప్రకటిస్తున్నారు.

రాయదుర్గంలో సాతానేరాలు

రాయదుర్గం, జనవరి 16. రాయదుర్గం ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ సి సుబ్బయ్య శెట్టిగారు తమ సిబ్బందితో సోమాలాపురం దగ్గరనున్న కొత్తూరు గ్రామంవెళ్ళి అలివేలి పంకటస్వామి శ్రీనివాసులు అనువారు బట్టీ పారా కాయచుండగా అరెస్టు చేసిరి 30 గ్యాలనల్ వూట 4 డ్రాములు సారాయి స్వాధీనపరచుకొనబడెను ప్రొహిబిషన్ అనులలోకి వచ్చినది మొదలూ యీ గ్రామం ఎన్నడూ సారా చేయబడలేదు. (స్వ. వి.)

మద్రాసులో తెలుగుజనాభా లెక్కలతారుమారు

రెండున్నరలక్షలమందేననడంహాస్యాస్పదమని

జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారి విజ్ఞప్తి

మదరాసు, జనవరి 23
"ఆంధ్రరాష్ట్ర స్థాపన సమస్యను గురించి పరిశీలన జరుపుతున్న న్యాయమూర్తి వాంచూకు సప్లయి చేయబడిన జనాభా లెక్కలలో మదరాసు నగరంలో 2½ లక్షలమంది తెలుగువారు వున్నట్లు ఇవ్వబడిందని రూఢిగా తెలుస్తున్నది దీని వలన ఎంత తెలివి తేటలుగల ప్రజలకళ్లలో దుమ్ము కొట్టటానికి ప్రయత్నం జరుగుతున్నదీ నిష్పక్షపాతముగ విచారించేవారికి సుస్పష్టం అవుతుంది కనుక రాష్ట్ర ప్రభుత్వం సప్లయి చేసిన జనాభా వివరాలను గురించి సమగ్రంగ పరిశీలనజరిపించుట అవసరమని" మదరాసు ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారు ఒక ప్రకటన చేస్తూ కేంద్ర ప్రభుత్వము, ప్రధాన మంత్రి, న్యాయమూర్తి వాంచూలకు విజ్ఞప్తి చేశారు
ప్రభుత్వంవారు న్యాయమూర్తి వాంచూకు సప్లయి చేసిన జనాభా అంకెలు పరిశీలించి కొనవని భావించేయుటకు తగిన పాత్యుపాదమగ్రి తయారవుతుందనీ మదరాసు నగరంలో తెలుగువారి జనాభా 40 నుండి 45% తక్కువ వుండటానికి వీల్లేదని కూడ శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు ప్రకటనలో అన్నారు.
"1951 జనాభా లెక్కల పత్రం రించి మదరాసు నగరంలో కొన్ని వారీగా ఎంతమంది వున్నారో వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. మద్రాసులోని మొత్తం జనాభా 14,80,000 మందిలో తెలుగువారు 2½ లక్షలని మ్యాథిల్లీవుండి ఏవో అంకెలువచ్చినట్లు తెలుస్తున్నది. ఈ అంకెలను రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాంచూకు సప్లయి చేసినట్లు కూడ తెలుస్తున్నది. ప్రభుత్వంవారు న్యాయమూర్తి వాంచూకు సప్లయి చేసిన అంకెలు శుద్ధ తప్పనని చెపుతున్నాము. ఈ సందర్భంలో శ్రీ రాజగోపాలాచారిగారి ప్రకటనను గమనించవలసి వుంటుంది. వారు 1952 ఆగస్టు 28 తేదీన తమిళ సారస్వతోత్సవంలో గవర్నరు, సుప్రీంకోర్టు జడ్జి శ్రీ చంద్రశేఖర అయ్యార్, హైకోర్టు న్యాయమూర్తుల సమక్షంలో మాట్లాడుతు తెలుగు వ్రాయటం, చదవటం రాని తెలుగు కుటుంబాలకు చెందినవారందరి పేర్లు చెప్పుకుంటే మదరాసు నగరంలో 6 లక్షలమంది తెలుగువారు వుండవచ్చని అన్నారు. వారి ప్రకటనబట్టయినా మదరాసులో తెలుగు జనాభా 40 నుండి 45% వరకు వుంటుందని తెలుస్తున్నది. తమిళములో గ్రంథాలు వ్రాసి మాట్లాడినంతమాత్రము తెలుగువారని తెలుగువారు కాదనటం హాస్యాస్పదం. రాజగోపాలాచారిగారు ఇంగ్లీషులో అనేక గ్రంథాలు వ్రాశారు. అంతమాత్రం చేత ఆయన తమిళుడు కాకుండా పోతారా? అల్లాగే తెలుగుకళ్లబొళ్లం వ్రాసినంత మాత్రమున బ్రాహ్మణేతర తెలుగువాడవుతాడా? ఆంధ్రరాష్ట్ర వాస్తవతత్రిలివప్పటి నుండి ముఖ్యమంత్రి పీటు ఫీలాయించి పుట్టపోతిం అయ్యాడు లాంటివారిని మనహాయించి నగరంలో తెలుగు మాట్లాడే జనాభా 16% వుంటారని ప్రచారం ప్రారంభించారు న్యాయమూర్తి వాంచూకు సప్లయి చేసిన అంకెలు పరిశీలనకొవుకనుక వానిని గురించి సమగ్రమైనవిచారణ జరిపించుట అవసరం అదీగాక 40 లేక 45% తెలుగువారిని బలవంతంగ ఇంకోరాష్ట్రములో కలిపివేయటం న్యాయంకాదు. కనుక మదరాసు నగరమును పరిసర ద్విభాషా ప్రాంతాలను కలిపి ఫెడ్ కమిషనర్ రాష్ట్రంగ చేయుటయే ఉత్తమమైన పరిష్కార మార్గం" అని కూడ న్యాయుడుగారు ప్రకటనలో తెలియజేశారు.

వినుకొండ తాలూకాకు శిస్తు రెమిషన్

బహిరంగసభలో అభ్యర్థన

వినుకొండ, జనవరి 16: పంటలు లేక మూడు సంవత్సరాలనుంచి బాధలకు గురి అవుతున్న వినుకొండ తాలూకాకు పూర్తి శిస్తు రెమిషన్ ఇవ్వాలనీ, నందికొండెను నందవర్ష ప్రణాళికలో చేర్చాలనీ, కూలీలకు పనులు కల్పించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 6 వ తేదీన శ్రీ తురిమెళ్ల శేషారామాంజనేయులు గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు.
ఈ సభకు 2000 మంది ప్రజలు కోజరైనారు. శ్రీ ఎస్. విజయరాజకుమార్, యస్. వీరాస్వామిగార్లు ఆంధ్రలో కమ్యూనిస్టులు రైతాంగంపట్ల ప్రదర్శిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రపంచశాంతికి మహత్తర సిద్ధాంతాలే ఆచరణనీయమని వుద్బోధించారు

ఆంగ్లమహిళలకు భారతీయ చేనేత చీరెలు

చేనేత పరిశ్రమాభివృద్ధికి సైగీరియా మిషనరీ సూచన

చిత్తూరు, జనవరి 19 "దక్షిణ భారతంలో చేసిన పారిశ్రామికుల నైపుణ్యాన్ని ప్రపంచంలో మరెక్కడా చూడలేదు. మీరు తయారుచేసిన చేనచీరెలు బ్రిటనులో మహిళలు కట్టుకుంటే ఎంతో అందంగా వుంటుంది చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందడానికి యిది చాలా సహాయకారిగూడాను" అని సైగీరియాలోని స్కాట్టిష్ మిషనరీ శ్రీ జెమ్స్ బ్యాలెంటైన్ జనరల్ సందర్భంలో అన్నారు. భారతీయ వస్తువులను గురించి ప్రస్తావిస్తూ మీరు భారతీయులు తయారు చేసిన వస్తువులంటే మీకు అభిమానంలేదు. కాస్త ఆమాత్రం అభిమానం 'మనది' అనే వుత్సాహం కలగకపోతే పుత్తడి తరగతికి చెందిన వస్తువులను తయారు చేయాలనే అభిలాష వుత్సాహం జనిస్తుంది అని విమర్శించారు.
(పి. టి. ఐ)

"డిపెన్సన్ విధానం రద్దు చేయాలి"

శ్రీ చైతన్యగారి విజ్ఞప్తి

విశాఖపట్టణం, జనవరి 19. స్థానికసి యిమ్ హైస్కూలులో 7 గురు విద్యార్థులు పరీక్షలకు పంపకుండా డిటెయిన్ చేయబడ్డారనీ, డెమోక్రాటిక్ స్టూడెంట్సు యూనియన్ వారి ఆందోళన భయంకరంగా హెడ్మాస్టరు గారు తీరిగి వారిని కలుపుకొని మరో జాబితాను పరీక్షరాయుం పంపిస్తానని ఒప్పుకున్నారనీ, కనుక సమ్మె విరమించుకున్నారనీ, కనుక సమ్మె ఎడ్యుకేషను బోర్డువారు స్కూలు అధికారులు పంపించే సప్లిమెంటరీ జాబితాలను, పరీక్షరాయుంను తీసుకోవలసిందనీ కోరుతూ శ్రీ చైతన్యగారు ఒక ప్రకటన చేశారు డిటెన్షన్ విధానం రద్దు చేయాలని కూడ విద్యామంత్రిని వీరి ప్రకటనలో కోరారు.

అవసరవస్తువుల కంట్రోలు కమిటీ

మదరాసులో పరిశీలన ముగింపు

మదరాసు, జనవరి 22: అవసరవస్తువుల సప్లయి తాత్కాలికాధికారులచట్టం, సప్లయిలు, సుప్పు చట్టం డ్రగ్ కంట్రోలు చట్టముల అమలుగురించి 20 తేదీనుండి పరిశీలన చేస్తున్న కమాండిటీ కంట్రోలు కమిటీ తమపనిని ముగించారు.
ఇవ్వాళ కోయంబత్తూరులో ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్సు దక్షిణభారత మిల్లుయజమానుల సంఘం, మదరాసు జవుళీవ్యాపారస్తుల సంఘం, నూనెగింజల వర్తకసంఘం, మందుల వర్తకసంఘం ప్రతినిధులను, మదరాసు ఆహారధాన్య వర్తకసంఘ ప్రతినిధుల సాక్ష్యమును కమిటీ తీసుకుంది
కమిటీసభ్యులు ఇవ్వాళ రాత్రి బయలుదేరి తెలంగాణా బయలుదేరుతున్నారు.

రీజియనల్ ట్రాన్సుపోర్టు ఆఫీసర్లు

మదరాసు, జనవరి 22: ఈ క్రింది వారు కాత్కాలికముగ రీజియనల్ ట్రాన్సుపోర్టు ఆఫీసర్లుగ నియమించబడ్డారు.
(1) కె శేషాచారి (2) టి. వి. రామానుజం (3) పి. ఆర్. సుబ్రహ్మణ్యం (4) జె. అప్పారావు (5) పి కాశీవిశ్వనాథశాస్త్రి (6) పి వెంకటరత్నం (7) కె.జి. జె. రామానుజప్రసాద్.

వైద్యపరీక్ష

బొంబాయి, జనవరి 21: డాక్టరు గిల్టనూ, ఆయనకు చికిత్స చేస్తున్న తక్కిన వైద్యులూ ఇవాళ రాజాత్రిభువన్ దేవస్థితిని పరీక్ష చేశారు. ఆయన దేవస్థితిలో అభివృద్ధి పొడనుపుతూ వున్నది.

ఉద్యోగవార్తలు:

మదరాసు, జనవరి 22 డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎ. కామేశ్వరరావుకు 1952 డిసెంబరు 16 నుండి 2 నెలల శెలవు మంజూరు చేశారు
డా॥ కె. పి ఆర్ హెబ్బార్ సర్ పంగుత్రిరములపాటు నెల్లూరుజిల్లా కేంద్రఆస్పత్రిలో గౌరవ అసిస్టెంటు సర్జన్ అధికారుగ నియమించారు.

ఉత్తరప్రదేశ్‌లో హిందీ వ్యాప్తికి కృషి

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సభ సిఫార్సు

లక్నో, జనవరి 21: లక్నో, అలహాబాదు, ఆగ్రా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు రెండు రోజులుగా యిక్కడ జరుపుతున్న సమావేశం నేటితో ముగింపుకు వచ్చింది.
యు. పి. లోని అన్ని విశ్వవిద్యాలయాలలోను హిందీవిభాగాధ్యక్షులుగా నిర్బంధించాలనీ, బి. ఎ. లోను ఎమ్. ఏ లోను హిందీని ప్రధాన పాఠ్యవిషయంగా తీసుకొనేవారు సంస్కృతాన్ని కూడ అభ్యసించాలని విషయం పెడితే బాగుంటుందనీ, ఉపాధ్యక్షులు సిఫార్సు చేశారు.
ఆగ్రా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా హిందీ ఇన్‌స్టిట్యూట్ ఒకటి పెట్టి దీనిద్వారా హిందీ భాషా వ్యాప్తికి కృషి చేయాలని ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ఉత్తరాభిన్న హిందీ పండితులకేకాక దక్షిణాది హిందీ పండితులకు కూడా స్థానం కల్పించాలనీ, కూడా వారు సిఫార్సు చేశారు.
ఈ సమ



Godrej గోద్రెజ్ రిజిస్టర్డు ★ స్టార్ వెల్

చోరులకు అభేద్యము

Telegrams: SMRUTHY

M. S. MEHTA

29 RATTAN BAZAAR

MADRAS P T. 11-5- 1952

Direct Importers of: WATCHES FIREARMS CLOCKS POLLED GOLD JEWELLERY SILK & LEATHER BUILDING MATERIALS & TOOLS ETC.

మెసర్సు గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, వారికి

164 బ్రాడ్వే, మద్రాసు.

అయ్యా,

నిన్నటి రాత్రి మా దుకాణములో కొందరు దొంగలు పడిరని మీకు తెలువవలసియున్నది. తాళము వేయబడిన మీ 'స్టార్ వెల్' వీరువాలో ఒకదానియందు డబ్బువున్నదనుకొని చోరులు దానిని అన్ని విధములైన పనిముట్లతో తలపడిరి వారు అన్ని సాధనములతో తయారై వచ్చినట్లు కనబడుచున్నది. విశేషంగా బలప్రయోగం జరిగినట్లు మీ 'స్టార్ వెల్' మీది గుర్తులు నిదర్శనంగా కనబడుతున్నవి.

దానిని తెరుచుటకు దొంగలు ఎంత ప్రయత్నించినను, మీ 'స్టార్ వెల్' వారి తాకిడికి జయప్రదంగా తట్టుకొన్నదని తెలుపుటకు సంతసించుచున్నాము. ఆ దుర్మార్గులు చివరకు పరాజయంబొంది ఆశాభంగముతో వెళ్ళిపోవలసి వచ్చింది.

మీరు తయారుచేయుచున్న వీరువాల రకములలో పోల్చి చూస్తే, 'స్టార్ వెల్' ఎక్కువ దృఢమైనది కాదని మాకు తెలియును. మేము వాడుతున్న మీ వీరువాలు యినుప పెట్టెలలో కొన్నిటిని ఎటువంటి గడబొంగుగూడ బలవంతంగా తెరవజేసిని మాకు గట్టి నమ్మకము కలదు.

మీ విశ్వాసపాత్రుడు,

ప్రొప్రయిటరు.

అసలు వుత్తరానికి ఇది సరియైన తర్జుమా

గోద్రెజ్ 'స్టార్ వెల్' గురించి ఇదిగో మరొక ప్రశంసాలేఖ.

ఈ అభేద్యమైన 'స్టార్ వెల్' అవసరమైనచో అమర్చబడిన బలిష్ఠమగు లోపలిభాగపు తాళముతో, ఇపుడు యెక్కువ రక్షణయిచ్చును.

అగ్ని ప్రమాదములలో మోటురకపు కొయ్యబీరువాలు వాటిలోనున్న వస్తువులతోసహా దగ్ధమైపోగా, గోద్రెజ్ వారి ఉక్కు స్టార్ వెల్స్ వాటిలోనున్న వస్తువులను చెక్కుచెదరకుండ భద్రపరిచినట్లుగూడ ప్రఖ్యాతిపొందినవి.

నిజంగా ఇటువంటి అత్యుత్తమమైన ప్రయోజనము కలది మీకు రు. 185 లకే లభించును.

78" ఎత్తు X 36" వెడల్పు X 19" లోతు

★ స్టార్ వెల్ కంటె ఉత్తమమైనది భారతదేశ యంత్రయుగానికి మార్గదర్శకుడు.

గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్, స్థాపితము 1897

మద్రాసు: 164, బ్రాడ్వే. హైద్రాబాద్: 1230, అబిడ్ రోడ్డు. బెజవాడ: ఏ ఓబుల్ రెడ్డి అండ్కో, మెయిన్ రోడ్డు. రాజమండ్రి: సదరన్ ఏజన్సీస్, మెయిన్ రోడ్డు. బెంగుళూరు: కమిషనర్ అండ్ జనరల్ ఏజన్సీ, 1130, నరసింహరాజా రోడ్డు.

బిడ్డ నిద్రిస్తున్నప్పుడే అతడి జలుబును ఉపశమింప చేయుడు.



నిద్ర సమయమందు మీ బిడ్డరొమ్ము మీదను, గొంతు మీదను, పిఱ్ఱ మీదను విక్స్ వేపోరబ్ రుద్దండి. ఆహ్లాదకరమైన ఈ అంశనంను అలుదును పెంచి రెండు విధాలుగ హరింపనారంభిస్తుంది

పట్టు వేసినమాదిరి పని చేస్తుంది

పేడి పుట్టించి ఉపశమనంకలిగించే పట్టు మాదిరి, వైద్యధారాన్ని ఉపశమింప జేస్తుంది

శ్వాసనాళాలు తెరుచుకొని ఊపిరి సులభమగునట్లు చేస్తుంది

దీని ఆవిరులు ఆఘ్రాణింప వలుతవి.

వేపోరబ్ వెలువరించిన ఔషధగుణంగల ఆవిరులు ప్రతినిశ్వాసంతోనూ లోపలికిపోయి ముక్కు దిబ్బెరను హరింప జేస్తవి. గొంతు మంటను అను నయం చేస్తవి. దగ్గును ఉపశమింప చేయును

ఆహ్లాదకరమైన, ఉపశమనకారకమైన ఈ ద్విగుణ ప్రభావం బిడ్డను సుఖంగాని నిద్ర బుచ్చు. రాత్రి గంటలకొలది పని చేస్తుంది పెద్దవారే సరికి. సాధారణంగా, ఎంత పెద్ద జలుబైన హరింప బడుచున్నది.

VICKS VAPORUB

విక్స్ వేపోరబ్

"విక్స్" మరియు "వేపోరబ్" ఇవి ట్రేడ్ మార్కులు

1 — 307

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

పిచ్చిహరిగారి సన్నాయివాద్యం

నానాల్‌నగర్ సర్వోదయ ప్రదర్శనలో ఆకర్షణ

నానాల్‌నగర్, జనవరి 19: అఖిల భారత కాంగ్రెసు సందర్భంగా జరిగిన సర్వోదయ ప్రదర్శనావసరంలో నాగస్వరకోవిద, దాలిపర్తి పిచ్చిహరిగారి సన్నాయివాద్యం ప్రజలను ఎంతగానో ఆకర్షించింది. వెనుక వీరు జయపురం కాంగ్రెసులోకూడా నాగస్వర వాద్యంతో ప్రేక్షకులను ముగ్ధులను చేసియున్నారు

ప్రతిదినం ఉదయం, సాయంత్రం సన్నాయివాద్యం వాయించబడింది దక్షిణదేశంలోని నాగస్వరవాద్యకులలో పిచ్చిహరిగారు చాల ప్రముఖులు వీరి మహాత్ముని భజన, గీతాలు రామధున్, త్యాగరాయకీర్తనలు ప్రజలను అధికంగా ఆకర్షించినవి.

రేడియో

ఆదివారం, జనవరి, 25 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు (ఎ) వలె, 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగున వా॥, 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 విన్నకోట రుక్మిణి వీణ, 5-50 కె రంగస్వామి (గాత్రం) 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 గీతావళి: యడవల్లి నాగేశ్వరరావు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 భజన (రి), 7-45 లయచిత్రము, 8 కె రంగస్వామి, 8-30 విన్నకోట రుక్మిణి వీణ, 9 ఆంగ్లమున వా॥, 9-15 మద్రాసు వలె

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 ఉదయగానము, 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 పార్వతీమహదేవకో, 1-30 గీతిమంజరి (రి), 1-40 హిందీలో వా॥ 1-50 గీతి కాహారం, 2 తమిళమున వా॥ 2-10 గానమంజరి (రి) 2-30 గీతికాగుచ్చం, 3 అమర్ భూపాలీ వీడియో సంక్షిప్త చిత్రము, 4 కథకళిపదాలు కీచకవధ (మళియాళం), 4-15 హోలు బాలు (కన్నడ నాటిక), 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 కె లిక్కప్పం పి జి రత్నప్ప, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, (ఆంగ్లం), 6-15 పి ఎస్ కోకిలం (గాత్రం) 6-45 నడిమంగళం వి. వి. సుబ్రహ్మణ్యం (గాత్రం) 7-15 తమిళమున వా॥ 7-30 సంధ్యాగానం (రి) 6-45 గీతమంజరి (రి) 8 మద్రాసు (బి) వలె 9 ఆంగ్లమున వార్తలు 9-15 మన రిపబ్లిక్ (ఆంగ్లప్రసంగం) మద్రాసు గవర్నర్ శ్రీప్రకాశ 9-30 మద్రాసు (బి) వలె 9-45 పాశ్చాత్యసంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వార్తలు 7-15 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యంగార్ (రి) 7-30 పిల్లలకార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వలె

మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతికాహారం (రి) కొత్తమంగళం శ్రీనివాసన్ 1-50 తెలుగున వార్తలు 2 వేణువు నిలయవిద్వాంసుడు 2-15 ఆటవిడుపు 3 మద్రాసు (ఎ) వలె 4 శాస్త్రీయసంగీతం (రి) 4-50 మద్రాసు (ఎ) వలె

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-15 సాయంసంగీతం (రి) 6-30 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు (ఎ) వలె 7-45 నమదు తపాల్ పెట్టె (తమిళం) 8 గురువాయూర్ పున్నమ్మాళ్ 8 30 టి అభిరామసుందరి వయోలిన్ 9 మద్రాసు (ఎ) వలె 9-30 వి దక్షిణామూర్తి 10 శ్రోతలకోరినపాటలు

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు. 7-15 వి. ఆర్. ధనం 7-45 టి. చౌడయ్య (రి) 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అజీజ్ర హమాన్, తుమ్రీ 8-50 ములాయ్ మహమ్మద్ ఖాన్, సారంగి 8-55 మధు నూదినవాపే, ఖయాల్ 9-15 బాల వినోదం 9-45 సంగీత శకుంతల పిల్లల కార్యక్రమం. (నాటిక) బాల జిల్లా.

మ॥ 12-30 షబ్ చేల్ (రి) 12-50 మరాటీలో వార్తలు. 1 శ్రీ సంవార్ 1-30 ఎమ్ ఎస్ రామారావు (రి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5-50 మరాటీలో కార్యక్రమం 6 ములాయ్ మహమ్మద్ ఖాన్, సారంగి. 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ శిరస్చేదం (కథానిక). తరంగాలు బి యల్ నారాయణరావు, రైలు అమ్మకాలు, హాస్యరచన. 7 తెలుగున వార్తలు. 7-15 అజీజ్ ర హమాన్, దాద్రా. 7-30 మధుమధుర భావే, ఖయాల్. 7-45 కన్నడ మున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 ములాయ్ మహమ్మద్ ఖాన్, సారంగి 8-30 వి ఆర్. ధనం (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు. 9-15 అజీజ్ రహమాన్, తుమ్రీ 9-30 మధునూదినవాపే, ఖయాల్ వసంత్.

మనజాతీయసంస్కృతికి సంస్కృతభాషపుట్టినిల్లు

ఆగిరిపల్లి కళాశాలప్రారంభోత్సవం:విద్యామంత్రి కృష్ణరావు, సూరిభగవంతం ప్రభృతుల ఉద్బోధ

(స్వకీయ విశేషిణి)

విజయవాడ, జనవరి 21; "సనాతన, అధునాతన విజ్ఞానాన్ని సమన్వయం పరచటానికి స్వభాషలో విద్యాభ్యాసం జరగాలి మన దేశంలో విభిన్నభాషా ప్రాంతాలున్నా, ఒక్క సంస్కృతీ, సంప్రదాయం నెలయటానికి సంస్కృతభాషయే మూలము" అని మద్రాసు విద్యాశాఖామంత్రి డాక్టరు ఎమ్ వి. కృష్ణారావుగారు నిన్న సాయంకాలం ఇక్కడికి సమీపంలో ఉన్న ఆగిరిపల్లి శ్రీ శోభనాద్రి లక్ష్మీనరసింహస్వామి సంస్కృత కళాశాలా ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు

మంత్రి డాక్టరు కృష్ణారావు, ఉస్మానియా విశ్వకళాపరిషత్ ఉపాధ్యక్షులు డాక్టరు సూరిభగవంతంగారిలు శ్రీయుతులు కోర్బల శోభనాద్రిశాస్త్రి, దంటు శ్రీనివాసశర్మగార్లు వెంటరాగా ఆగిరిపల్లికి వెళ్ళారు

డాక్టరు కృష్ణారావుగారు విజయవాడనుంచి వెళ్లేముందు స్థానిక న్యాయవాదుల సంఘుకబీలో కొంతసేపు ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు. పలువురు న్యాయవాదులు శ్రీ కృష్ణారావుగారిని ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన వివిధ విషయాలమీద ప్రశ్నలు అడిగిపించారనీ, న్యాయవాదులు ప్రజానీకంలో ఉత్తమ సంప్రదాయాల ప్రచారానికి పూనుకోవాలని మంత్రిగారు సలహా ఇచ్చారనీ తెలుస్తున్నది

ఆగిరిపల్లి సంస్కృత కళాశాలా ఉత్సవాలలో పాల్గొనటానికి మద్రాసు ప్రభుత్వ ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి. మేకా రంగయ్యప్పారావు ఎం ఎల్ ఏ, ఉపనిషత్తు స్వామిజీ, ఇనస్పెక్టర్ ఆఫ్ ఓరియన్టల్ స్కూల్స్ మద్రాసు శ్రీ టి ఎస్ సుబ్రహ్మణ్యఅయ్యర్, నూజివీడుబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు తోపల్లి వెంకటప్పయ్య, స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు హోతా విశ్వనాథం, బందయి జాతీయ కళాశాలప్రిన్సిపాల్ శ్రీమాన్ ఎస్ టి.జి. వరదాచార్యులు ప్రభృతులు వచ్చారు.

ఈ ప్రారంభోత్సవానికి ముందు డాక్టరు కృష్ణారావుగారు ఆగిరిపల్లి బోర్డుహైస్కూలుసందర్శించారు అక్కడ ప్రధానోపాధ్యాయులు శ్రీ విశ్వనాథంగారు మంత్రి, రంగయప్పారావు, భగవంతంగారలకు స్వాగతపత్రాలు సమర్పించారు ఈ సమావేశానికి ఎమ్. ఆర్ అప్పారావుగారు అధ్యక్షతవహిస్తూ శ్రీ భగవంతం, కృష్ణారావుగార్లను ప్రశంసించారు

మంత్రి డాక్టరు కృష్ణారావుగారు సమాధానమిస్తూ మనదేశంలో ప్రతి ఒక్కరికీ విద్యనొందడేయడానికి దాదాపు పది, పదిహేను సంవత్సరాలు పట్టవచ్చునని, అయితే ప్రజాసహకారం, విద్యావంతుల సహాయం కావాలనీ, సేవాదీక్ష, పట్టుదలతో పనిచేసేముందు తరంవారికి విరివిగా విద్యావసరాలు కలుగజేయాలన్నారు.

డాక్టరు భగవంతంగారు ప్రసంగిస్తూ స్వతంత్ర భారతంలో పెరిగే అవకాశంకలిగినందుకు బాలబాలికలు అదృష్టవంతులనీ, వ్యవసాయకృషిద్వారా అభివృద్ధి కావడానికి అన్నివిధాలా కృషి చేయాలన్నారు

ప్రధానోపాధ్యాయులు శ్రీ విశ్వనాథంగారి వందన సమర్పణతో సభ ముగిసింది

ఆగిరిపల్లి సంస్కృత కళాశాలా ప్రారంభోత్సవం బాలికల గేయంతో ప్రారంభమైంది మంత్రి కృష్ణారావుగారు జాతీయపతాక కొత్తవాన్ని జరిపారు

కళాశాలా కమిటి కార్యదర్శి సూరి శోభనాద్రిశాస్త్రిగారు అతిథులకు స్వాగతంచెప్పారు తరువాతి వేదపఠన జరిగింది

శ్రీ దంటు శ్రీనివాసశర్మగారు మంత్రులు, పండితులు, విద్యావంతులు సమావేశంకావడంతో నవ్యాంధ్ర రాష్ట్రంలో భాషాభివృద్ధికి ఇది నాంది కాగలదన్నారు

ఈ ఉత్సవాలకు శ్రీ మేకా రంగయప్పారావు, ఎమ్ ఎల్, ఏ గారు అధ్యక్షత వహించారు

మంత్రి డాక్టరు కృష్ణారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"సంస్కృతభాష విషయంలో బాధపడుతున్నవాడిని కావటంవల్ల ఇక్కడ నిలవటానికి ఆస్కారం కలిగింది ఈ సంస్థకు బీజాలు నాటింది శ్రీ సూరి భగవంతంగారి తండ్రిగారైన శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు చిరస్మరణీయులు దాదాపు 45 సంవత్సరాలుగా వారి సుహృద్భావంవల్ల, శ్రీ భగవంతంగారి ఆదరణ, ప్రోత్సాహంవల్ల ఈ సంస్థ పనిచేయటం గర్వకారణం. ఏ సంస్థలైనా స్థాపకులైన వ్యక్తుల మనోబలం, సంస్కృతిమీద ఆధారపడిఉంటాయి ఈ సంవత్సరం ఈ విద్యాసంస్థ విశ్వకళాపరిషత్తు అనుబంధసంస్థఅయింది, అటువంటి ఆ సంస్కృతి కళాశాలను ప్రారంభించే అవకాశం లభించడం ఆనందం

"మనదేశంలో రాజకీయ స్వాతంత్రంలభించినా, మానసిక బానిసతనం పోలేదు. జాతీయజీవన పునర్నిర్మాణానికి భావదాస్యంపోయి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అలవరచుకోవాలి, అందుకు భాషా రాష్ట్రాల విభజనమే ముఖ్యం అప్పుడే ప్రజాసామాన్యానికి సుఖభాషాభివృద్ధికి సన్నిహిత సంబంధం ఏర్పడుతుంది, రాజకీయ వ్యవహారాలన్నీ దేశభాషలలో నే నడిపితే, నయోజనులందరికీ పరిజ్ఞానం కలిగించ వీలవుతుంది రాష్ట్రాలమధ్య సన్నిహిత సంబంధానికి విశేష ప్రచారంలో ఉన్న ప్రాంతీయ భాషలతో సన్నిహిత సంబంధంగల పరిభాషను అలవరచుకోవాలి

"ఇక భారతీయ సంస్కృతికి సంస్కృతమే పుట్టినిల్లు సంస్కృత భాషను బాగుగా నేర్చుకోగాను, నిర్భంధంగాను బోధించటమన ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఇటువంటి మూలసంస్థల ప్రోత్సాహానికి అందరూ పూనుకోవాలి"

డాక్టరు సూరిభగవంతంగారు కళాశాలా పూర్వచరిత్రను సంగ్రహంగా వివరిస్తూ 1908 లో ఈ సంస్థను శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రి అధ్యక్షతన ఒక కమిటి ప్రారంభించిందనీ, ఆంధ్ర ప్రముఖులైన శ్రీ వేటూరి శివరామశాస్త్రివంటి ప్రతిభగలవారందరూ ఈ కళాశాల విద్యార్థులేనని, ఇప్పట్లో ప్రతిభ, ప్రజ్ఞగల విద్యార్థులసంఖ్య తగ్గిందనీ, ఈ సంస్థకు ధనదారిద్ర్యం లేకపోయినా, ప్రతిభగల విద్యార్థుల దారిద్ర్యం ఏర్పడిందనీ, సంస్కృతి విద్యా ప్రతిభను గౌరవించే అలవాటు పోయిందనీ, ఆధునిక, నవాతన పద్ధతుల సమన్వయ పరచడం ద్వారా సంస్కృతవిద్యకు ప్రచారం కలుగజేయటానికి ఈ సంస్థ విద్యావిధానంలో మార్పులు కలుగజేశారనీ, పండితులకు ఉపాధి కలిగించే విషయంలో ప్రజాప్రభుత్వం, ప్రజలు శ్రద్ధతీసుకొని, ప్రాచీనవిద్యలోని సంప్రదాయాలు, ప్రతిభనుచాటే అవకాశాన్ని కలుగజేయాలన్నారు.

ఆస్థానకవి శ్రీ పాద కృష్ణమూర్తిగారు సంస్కృతభాష ప్రశస్త్యాన్ని వివరిస్తూ సంస్థను ఆశీర్వదించారు

ఉపనిషత్తు స్వామిజీ "సంస్కృతాన్ని" గురించి ప్రసంగించారు

రాత్రి భోజనానంతరం డాక్టరు సూరిభగవంతంగారి అధ్యక్షతన ఆగిరిపల్లిలో బహిరంగసభ జరిగింది మంత్రి డాక్టరు కృష్ణారావు, మేకా రంగయప్పారావుగారలు ప్రజాస్వామిక యుగంలో ప్రజల విద్యుక్తధర్మాన్ని గురించి ప్రసంగించారు

ఈ రోజు సాయంకాలం సాహిత్యగోష్ఠి ముగిసిన తర్వాతి సరాసరి రాత్రి మద్రాసు మెయిల్‌లో డాక్టరు కృష్ణారావుగారు మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు.

హైదరాబాదులో ఆరోగ్య సభలు

హైదరాబాదు, జనవరి 22: ఈ నెల 29 తేదీనుంచి 31 దాకా ఇక్కడ జరగనున్న ఆరోగ్యకేంద్ర సంఘసభలకు యూనియన్ ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాజకుమారీ అమృతకౌరుగారు ప్రారంభోత్సవం జరుపుతారు దేశంలోని అన్ని రాష్ట్రప్రభుత్వాల ఆరోగ్యమంత్రులందరూ ఇంగులో సభ్యులు పరిసర పారిపుద్ధ్య సంఘాల నివేదిక మూలించినట్ట ప్రజారోగ్య శాసనమూ, వైద్యవిద్యలో ఏకైకవిధమైన ప్రమాణం ఏర్పాటు, వైద్యులూ, హకీములూ, డాక్టర్లకు తగినశిక్షణ, వారి వృత్తుల్లో నియమనిబంధనలు ఇత్యాది వివిధవిషయాలు ఈ మహాసభలో చర్చింపబడుతాయి

జీతాలు తగ్గించాలని ప్రభుత్వం సూచన: కార్పొరేషన్ తిరస్కృతి

మద్రాసు, జనవరి 28 మద్రాసు కార్పొరేషన్ సాధారణసభ నిన్న సాయంత్రం మేయరు శ్రీ టి చెంగల్వరాయన్ గారి అధ్యక్షతను జరిగినపుడు ప్రభుత్వంవారు రూ 800 పైబడి జీతాలుగల ఉద్యోగులకు 10% జీతమును కోతిచేయుటకు తీర్మానపెట్టియున్న నిర్ణయమును కార్పొరేషను ఉద్యోగులకు వర్తింప చేయకుండుటకు తీర్మానించింది.

ప్రభుత్వమువారు తమ నిర్ణయమును కార్పొరేషనువారికి పంపుతూ ఆవిషయంగురించి కార్పొరేషను అభిప్రాయమును పొందవలెనని కమిషనరను కోరియుండిరి

కార్పొరేషను సమ్మలు ఆర్థికకమిటి వారు యీవిషయమును విచారించి ప్రభుత్వోద్యోగులకు లభించే అదనపు సౌకర్యాలు తమ ఉద్యోగులకు లేని కారణమునను కార్పొరేషను ఉద్యోగుల జీతాలు ప్రభుత్వోద్యోగుల జీతాలతో సమానంగా లేనందువల్లను యీ కోతను అనుమతించడం భావ్యంకాదని కమిటీవారు తెలుపుతున్న అభిప్రాయంతో సభవారు ఏకీభవించి పైవిధంగా తీర్మానించారు కార్పొరేషను రూ 300 పైగా జీతాలు గల ఉద్యోగులు 59 మందియున్నారు 10% కోతి అనుసరిస్తే దాదాపు రూ 1 5000 మాత్రమే మిగులువచ్చింది

జనవరి 16 వ తేదిన రిపబ్లిక్ దినోత్సవం జరపటానికి ఖర్చులకు గాను రూ 2500 మొత్తమును కార్పొరేషను సభవారు మంజూరు చేశారు అల్డర్మెన్ ఎన్నికల కమిటీలకు సభ్యులనెన్నికల సర్వేవాటు సంబంధించిన నిబంధనలను మార్పుచేస్తూ తీర్మానించారు.

క్రీడారంగం:

మద్రాసు ఒలింపిక్ పోటీలలో 6 కొత్తరికార్డులు

స్కూళ్ల చెడుగుడులో కొల్లూరు గెలుపు: జనార్దనరావుకు 'మద్రాసుశ్రీ' బిరుదు

మద్రాసు, జనవరి 23. ఇక్కడ జరుగుతున్న మద్రాసురాష్ట్ర ఒలింపిక్ పోటీలలో నిన్న 6 కొత్తరికార్డులు నెలకొల్పబడ్డవి స్త్రీల 100 మీటర్ల హర్డిల్స్‌పందెం, స్త్రీలు బల్లెం విసిరే పోటీ, పురుషుల 200 మీటర్ల హర్డిల్స్ పురుషుల 10 వేల మీటర్ల పరుగు, బాలుర బ్రాడ్ జంప్, షాట్ పుట్ పోటీలలో ఈ రికార్డులు నెలకొల్పబడ్డవి.

స్కూళ్ల చెడుగుడు ఫైనల్సులో కొల్లూరు అజాద్ బోర్డుహైస్కూలు గుంటూరు యు ఎస్. సి ఎం. హైస్కూలును ఓడించింది బాస్కెట్ బాల్ సెమిఫైనల్సుకు అనులాపురం ఎల్ ఓ ఎసోసియేషన్ 'ఎ' జట్టు వచ్చింది మద్రాసుసిటీ ప్రతినిధి జనార్దనరావుకు కరీర సౌష్ఠవం పోటీలో ప్రథమస్థానం-మద్రాసు శ్రీ బిరుదు-లభించింది

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త జాతీయ రికార్డు

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బాటిం వెయిట్ తిరగతిలో సి ఎన్ సెల్లింగిరి (కోయంబత్తూరు) స్నాచ్ (రెండు చేతులలోనూ బరువును ఒకే సారి తలపైకి ఎత్తి అక్కడనుంచి మళ్లీ భుజాలవరకూ, అక్కడనుంచి కిందికి తీసుకుని రావటం) లో 185 పౌన్లను ఎత్తి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. లోగడ ఈ తరగతిలో ఉన్న 180 పౌన్ల రికార్డునుకూడ ఇతడే నెలకొల్పాడు.

ఈ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో లైట్ హెవీ వెయిట్, మిడిల్ వెయిట్ల ఫైనల్సు ఫలితాలుకూడా కొత్త రాష్ట్ర రికార్డులే.

మిడిల్ వెయిట్— పి ఎస్ జి రామన్ (తంజావూరు) 623 ఇతడు జెర్క్ (పైకి బరువుతెత్తి ఒక కాలును వెనక వేటటం) లో 265 పౌన్లతో కొత్త రికార్డును నెలకొల్పాడు

లైట్ హెవీ వెయిట్ ముక్కండి (తిరునల్వేలి) ప్రెస్ (బరువును క్రమంగా భుజాలవరకూ, పైకి, మళ్లీ భుజాలవరకూ, అక్కడనుంచి కిందికి దించటం), స్నాచ్, జర్క్‌లు మూడింట్లోనూ, మొత్తం బరువులోనూ కొత్త రాష్ట్ర రికార్డులు స్థాపించాడు ఆవి- 205, 190, 270, 665. జనార్దనరావు ఇందులో రెండవ వాడుగా వచ్చాడు.

బాంటం వెయిట్-(1)సి. ఎన్ వేలంగి మనిషి బరువు 123½ పౌ ప్రెస్ 170 స్నాచ్ 185 జెర్క్ 215, మొత్తం 570 (2) పలనియప్పన్ (సేలం) 120 150, 155,210, 515 ఫెదర్ వెయిట్-1) కె వి. తిరుమలయ్య (సేలం) 130½ 180,180,530,220 (2) ఆర్ కాళిదాస్ (తిరుచ్చి సదరన్ రైల్వే) 130, 165,220,550

కె వి తిరుమలయ్య కరీరసౌష్ఠవ పోటీలో రెండవవాడుగానూ, అందరి కన్నా కండలు జిగిఉన్నవాడుగాను ఎన్నిక అయినాడు

ఇతర రికార్డులు

(1) పురుషుల 200 మీటర్ల పరుగు-22 2 సె ఎవిక్ జాకబ్ (మద్రాస్ పోలీసు)

(2) పురుషుల 10 వేల మీటర్లపరుగు 34 ని 1 6సె- కరుణాకరన్ సంబియార్ (మద్రాసు పోలీసు)

(3) స్త్రీల 100 మీటర పరుగులో మిస్ జాన్ డీక్రెస్టర్ (సింహళం) 13ని 7 సె

(4) స్త్రీలజావెలిన్ త్రో-72 అ 52 అం- మిరాబక్ (స్క్వీన్ మేరీస్ కాలేజ)

(5) బాలురషాట్ పుట్-41అ 33/8 అం-డేవిడ్ లనండర్ (తిరుచి సెంట్ జాన్స్ స్కూలు)

(6) బాలుర బ్రాడ్ జంప్-20 అ 3¼అం- నోయెల్ ఫర్నాండెజ్ (కోలార్ గోల్డ్‌ఫీల్డ్ హైస్కూలు)

పోటీల వివరాలు

ఈకింద్రివి ఫైనల్సు పోటీల ఫలితాలు -మారథాన్ పరుగుపందెం (26 మైళ్లు 384 గజాలు) (1) కె గోపాలరాజ్ (విరుధునగర్ వివేకానంద స్పోర్ట్స్‌క్లబ్) 3 గం. 56 ని 36 సె (2) శ్రీనివాసన్, (3) డి. ఎస్ వేణుగోపాల్.

10 వేల మీటర్ల పరుగు-(1)కరుణాకరన్ సంబియార్ 34 ని. 16 సె. (2) అలంకారం (పోలీసు) (3) పామల్ (పోలీసు).

800 మీటర్లు-జె ఆర్. డి సిల్వా (సింహళం) 1 ని 58 8 సె, (2)లక్ష్మణన్ (సదరన్ రైల్వే) (3) జె ఆర్ జోసెఫ్ (పోలీస్ ట్రెయినింగ్ కాలేజి నెల్లూరు)

200 మీటర్లు-1) ఐవన్ జాకబ్ 22 2 సె. (2) మారిముత్తు (పోలీసు) (3) జె ఆర్ జోసెఫ్.

హాప్-స్టెప్-జంప్-1) సైల్ డీసిల్వా (సింహళం) 44 అ. 8 అం (2)పాల్ జాకబ్ (మద్రాసు యూనివర్సిటీ (3) ఎం జి అలెగ్జాండర్ (పోలీసు ట్రెయినింగ్ కాలేజి).

400 మీటర్ల హర్డిల్స్-1) బాలకృష్ణఫణిక్కర్ (పోలీసు) 58 3 సె. (2) కృష్ణమూర్తి (సదరన్ రైల్వే) (3) కృష్ణన్ (పోలీసు).

బాలురు-800 మీటర్లు-1) పలనియప్పన్ (కె కె హైస్కూలు వేలూరు) 2 ని 10 8 సె (2) శ్రీరాములు (బి ఎస్ కన్నన్ హైస్కూలు చిత్తూరు), (3) షణ్ముగం (త్యాగరాయనగర్ హైస్కూలు)

బ్రాడ్ జంప్. (1) నోయెల్ ఫర్నాండెజ్ 20 అ. 3½ అం (2) రాయప్పన్ (ఎం సి సి హైస్కూలు), (3) నూడిలైముత్తు

షాట్ పుట్ : డేవిడ్‌లనెంటర్ 41 అ 33/4 అం. (2) కుప్పూసామి, (3) గోపాలస్వామి.

హైజంప్ (1) మహేంద్రన్ (పసుమలై హైస్కూలు) 5అ 4 అం (2) జెనకిభామజి, (3) పంచయ్యన్

400 మీటర్లు. (1) శ్రీరాములు (చిత్తూరు కృష్ణన్ హైస్కూలు) 55 5 సె. (2) కురువిళ్లజన్, (3)లక్ష్మణరావు (మైలాపూర్ పి ఎస్ హైస్).

స్త్రీలు: డిస్కస్(లో-(1) పార్వతి, కె రాల్ (స్క్వీన్ మేరీస్) 58 అ 11 అం. (2) జయలక్ష్మి (స్క్వీన్ మేరీస్), (3) మోనికామార్టిన్ (సింహళం)

100 మీటర్లు- (1) జాక్ డీక్రెస్టర్ (సింహళం) 13 7 సె, (2) ఐ జేసురత్నం (స్క్వీన్ మేరీస్), (3) గ్రేస్ ఫిలిప్ (విమన్స్ క్రిస్టియన్).

జావెలిన్(లో-(1)మారాబక్(స్క్వీన్ మేరీస్) 726 6 అం. (2) జి. వైట్ (పేపేరి వై. ఎం సి ఎ), (3) చెల్లా సాలామన్ (విమన్స్ క్రిస్టియన్).

చెడుగుడు

నేటి ఉదయం స్కూళ్ల చెడుగుడు ఫైనల్సులో కొల్లూరు అజాద్ బోర్డు హైస్కూలు జట్టు గుంటూరు యు ఎల్ సి.ఎం హైస్కూలు జట్టును 51 పాయింట్ల తేడాతో ఓడించింది (69-18) నిన్న సాయంత్రం సెమిఫైనల్సులో యు ఎల్ సి ఎం జట్టు తిరువళ్ళూరు ఆర్ బి సి సి హైస్కూలును ఓడించింది

క్లిబ్బుల, కాలేజీల పోటీఫైనల్సు రెండూ మద్రాసు తిలక్ వ్యాయామమండలి జట్లే (ఎ, బి) వచ్చినవి ఫైనల్సులో తిలక్ 'ఎ' జట్టు తిలక్ 'బి' జట్టును 25 పాయింట్ల తేడాలో ఓడించింది 'ఎ' జట్టులో కాప్టెన్ ఎం అప్పారావు, ఇ గోవిందస్వామి బాగాఆడారు. తిలక్ 'బి' లో భర్గలింగం బాగా ఆడాడు

నిన్న సెమిఫైనల్సులో తిలక్ 'ఎ' జట్టు కేపల్లె శివాజీమండలిని ఓడించింది (58-14)

బాస్కెట్ బాల్

నిన్న సాయంత్రం, నేటిఉదయం జరిగిన పోటీలఫలితంగా బాస్కెట్ బాల్ సెమిఫైనల్సుకు అనులాపురం ఎల్ పి. ఎసోసియేషన్‌జట్టు వచ్చింది ఈ జట్టు నిన్న వారియర్స్ 'బి' జట్టును ఓడించింది (71-22) ఎల్ పి 'ఎ' జట్ట